

# ఉత్తరం ఇస్తే చెప్తాను

★ నపుంసకత్వం (స్తంభన దోషాలు)

★ హస్తప్రయోగం ★ సంతానం లేకపోవటం

★ అనారోగ్యమూ-సెక్స్

★ కామవాంఛ లేకపోవటం ★ నిద్రా స్ఖలనాలు

★ శీఘ్రస్ఖలనం ★ అసహజ కామప్రవర్తన

★ స్వలింగ ఆకర్షణ సమస్య

★ జననాంగ దోషాలు ★ దాంపత్య సమస్యలు

★ లైంగిక ఆరోగ్యం

★ ఇతర సెక్సు సమస్యలు, సందేహాలు

ఉంటే ... ఈ శీర్షికద్వారా

**ఉచితంగా**

జవాబులు లభిస్తాయి.

వ్యక్తిగతంగా జవాబు కోరితే స్వంత అడ్రసు రాసిన కవరు, 5 రూ॥ల స్టాంపులు జతపరచాలి.

మీ పేరు, వివరాలు, రహస్యంగా ఉంచబడతాయని వేరే చెప్పక్కర్లేదు. పూర్తి అడ్రసు వ్రాసిన కవరు, స్టాంపులు జతపరచని పాఠకులకు వ్యక్తిగతంగా జవాబులివ్వబడవు.

తమసోమా జ్యోతిర్గమయ

" చుట్టూఉన్న చిమ్మచీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే, ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది."

## అపక్రమ బ్లీడింగ్

**నాకు పెళ్ళయి 4 సం॥లు. మాకు 2 సం॥ల పాప. నాకు 6 నెలల నుంచి బహిష్టు సరిగా రావటం లేదు. బహిష్టు అయినరోజు నుంచి 4 రోజులపాటు బ్లీడింగ్ అవుతోంది. మళ్ళీ 9వ రోజున కాని 10వ రోజున కాని మొదలై మరో 3-4 రోజులుంటుంది. ఇలా ఎందుకు జరుగుతుందో నాకు భయమవుతోంది. మాకు పరిష్కారం తెలియజేయండి.**

**- జి.ఆర్., గుజరాత్.**

జ. మీరొకసారి మీ గైనకాలజిస్టు (స్త్రీల స్పెషలిస్టు)కి చూపించుకోవాలి. వారు అవసరమైన పరీక్షలు చేసి చికిత్స చేస్తారు. కుటుంబ నియంత్రణ కోసం ఏవైనా పద్ధతులు పాటిస్తుంటే వాటి వివరాలు డాక్టర్‌కి చెప్పండి. ఇట్లా బహిష్టు ఆగిన కొద్దిరోజులకే మళ్ళీ స్టార్టవటం సరైనది కాదు కాని, భయపడవలసిందేమీ లేదు. అశ్రద్ధ చేయకుండా వెంటనే చూపించుకుంటే త్వరగా చక్కబడుతుంది.

## నాకు సహాయపడగలరా?

**నేను HIV పేషెంటుని. నా భార్య, యిద్దరు పిల్లలు HIV తో మరణించారు. అప్పటినుంచీ ఒంటరిని. నాకు HIV బయట పడినప్పటి నుంచీ కుటుంబానికి దూరంగా ఒంటరిగా ఉంటున్నాను. నాకు ఎవరైనా HIV+ve అమ్మాయిని పెళ్ళిచేసుకోవాలని ఉంది. కాని ఇద్దరికీ మందుల ఖర్చు భరించలేను. నా భార్యపిల్లలకోసం లక్షన్నర రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించినా దక్కలేదు. ఫైనాన్స్ బిజినెస్‌లో కొంత లాసయ్యాను. ప్రస్తుతం నెలకి 1000 రూ.లు వస్తాయి. నేను పెళ్ళి చేసుకోవడానికి సహాయపడగలరు.**

**-వి.ఎ., కరీంనగర్.**

జ. మీ ఆరోగ్యం సంగతి, కుటుంబం సంగతి, ఆర్థిక స్థితిగతులూ అన్నీ తెలిసి ఎవరైనా HIV పాజిటివ్ కాని, నెగిటివ్‌గాని అయిన స్త్రీ స్వచ్ఛందంగా ముందుకు వస్తే మీ కోరిక తీరుతుంది. దిన పత్రికలో వివాహ ప్రకటన ఇచ్చి చూడండి.

HIV కి చికిత్స, పరీక్షలు ఖర్చుతో కూడుకున్నవి. ప్రస్తుతం మందులు ఖరీదు బాగా తగ్గినమీదట కూడా కనీసం నెలకి 2000-2500 కేవలం మందులకే అవుతున్నాయి. ఇద్దరికీ అంటె రెట్టింపు ఖర్చు. కేవలం ఖర్చే కాక ఇతర సమస్యలు

## అభిసారిక ప్రచురణలు

### లైంగిక విజ్ఞాన గ్రంథాలు

| | |
|---|---|
| లైంగిక వైద్యశాస్త్రం - 1 | రు. 25 |
| లైంగిక వైద్యశాస్త్రం - 2 | రు. 30 |
| లైంగిక వైద్యశాస్త్రం - 3 | రు. 25 |
| కామ ప్రవృత్తి | రు. 15 |
| కామ జిజ్ఞాస | రు. 15 |
| తీయని బాధ | రు. 20 |
| కామవాంఛ | రు. 20 |
| వాత్స్యాయన కామసూత్రాలు - 1 | రు. 25 |
| వాత్స్యాయన కామసూత్రాలు - 2 | రు. 40 |
| జననాంగ విజ్ఞానం (డా॥పూషా) | రు. 24 |
| కామశిల్పం | రు. 50 |
| ప్రణయ కళ | రు. 40 |
| దాంపత్య రహస్యం | రు. 50 |
| రతి రహస్యం | రు. 25 |
| సృష్టి రహస్యం | రు. 25 |
| శృంగారం | రు. 30 |
| నాగరిక దాంపత్యం | రు. 20 |
| పిల్లల పెంపకం | రు. 25 |
| సంతానం 1వ భాగం | రు. 25 |
| గర్భధారణ సమస్యలు | రు. 20 |
| స్తొస్తవం | రు. 20 |
| శీఘ్రస్ఖలనం | రు. 25 |

### ఇతర రచనలు

| | |
|---|---|
| మనస్తత్వాలు | రు. 20 |
| ప్రియురాలు | రు. 20 |
| పెళ్ళి తిరకాసు | రు. 20 |
| మీనాక్షి ముద్దు | రు. 20 |
| వరూధిని | రు. 20 |
| వైశేషికమ్ | రు. 10 |
| గౌతమధర్మ సూత్రాలు | రు. 30 |
| మీరు మీ ఆరోగ్యం (డా॥ పూషా) | రు. 20 |
| యోగ చికిత్స | రు. 25 |
| యోగాభ్యాసం | రు. 20 |
| కామేశ్వరి కథ | రు. 30 |

కావలసినవారు పుస్తకాలకు ఆర్డరిస్తూ కొంతసొమ్ము ఎడ్వాన్స్‌గా పంపాలి

రాంషా-శిరీష పబ్లికేషన్స్,
40, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట-533 440.
ఫోన్:2327454


అనేకం ఉంటాయి. అనారోగ్యంవల్ల ఖర్చు ఏర్పడటవే కాదు, ఆదాయం కూడా తగ్గిపోతూంటుంది. భార్యాభర్తలిద్దరూ HIV సోకిన వారే అయి కుటుంబంనుంచి వేరుగా ఉంటూంటే ఏ ఒక్కరు అనారోగ్యం పాలైనా రెండవవారు కూడా వారి సపర్యలకోసం పనిలోకి వెళ్ళడం మాని ఆదాయం నష్టపోవటం జరుగుతుంది. అది ఆర్థిక భారం పెంచుతుంది. ఇద్దరూ అనారోగ్యపడితే, సేవచేసే వాళ్ళుండరు. ఇవన్నీ కూడా ఆలోచించుకోవాలి. కుటుంబం లోని వారు కూడా కొడుక్కైతే చేస్తాం కాని కోడలికెక్కడ చేస్తాం అనడం తరచు జరుగు తోంది. ఇలాంటి సాధకబాధకాలన్నీ ఆలో చించుకుని నిర్ణయించుకోండి. పోషించగల స్తోమత లేకపోతే సాహసం చెయ్యకండి. మనసుని సామాజిక సేవ, ఆధ్యాత్మిక చింతన వృత్తిలో ఉన్నత స్థాయికి ఎదగడం వంటి విషయాలపై మనసులగ్నం చేయడం ద్వారా ఒంటరితనం జయించండి.

## మళ్ళీ సంతానం కలగాలంటే

**ప్ర. నేను 4 సం॥ల క్రితం వేసక్టమీ చేయించు కున్నాను. మాకొక బాబు. ఇంకొక పాప లేక బాబు కావాలని ఉంది. అందుకు ఏవైనా మార్గాలుంటే తెలుపవలెను. రీ ఆపరేషను చేయవలసి ఉంటుందా? నా వయస్సు 33 సం॥లు.**

**-బారాముల్లా.**

జ. అవును. మళ్ళీ సంతానం కలగాలంటే మీరు రీకెనలైజేషన్ ఆపరేషన్ చేయించు కోవాలి. వేసక్టమీ జరిగినచోటు, పద్ధతి,కాలాన్ని బట్టి సక్సెస్ రేటు ఉంటుంది. వేసెక్టమీ అయి నాలుగేళ్ళే కాబట్టి ట్యూబుల్ని తిరిగి కలిపే ఆపరేషన్ విజయవంతమయ్యే అవకాశం ఉంది. యూరాలజిస్టుని సంప్రదించండి.

అయినా ఈ రోజుల్లో ఒకే సంతానంతో కుటుంబాన్ని పరిమితం చేసుకొంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఆరోగ్యం, సంపద, అభివృద్ధీ పరిమిత సంతానం వల్లనే కదా సాధ్యమయ్యేది?! అలా ఆలోచించకూడదూ?

## బాధించకండి

**నా సమస్య ఏమిటంటే నేను రతిని కనీసం 2 గంటలు చేస్తాను. అలా చేయటంవల్ల నా భార్య తట్టుకోలేక గగ్గోలు పెడుతుంది. అందువల్ల నాకు నాభార్యపై ఇంట్రస్టు తగ్గి, యితరులపై ఆకర్షణ కలుగుతోంది. నాలో ఒక ట్రిక్ ఉంది. అదేంటంటే నేను కావాలను కుంటే స్ఖలించగలను. వద్దనుకుంటే మానగలను. గంటకిపైగా స్ఖలించకుండా రతిలో ఉండటం వల్ల ఎఫెక్ట్సు ఉంటాయా? నా భార్య నాతో సహకరించుటకు ఎటువంటి సలహాయిస్తారు?**

**-టి.వి.,**

మామూలుగానైతే రతిలో స్ఖలించడానికి మరీ ఎక్కువ సమయం పట్టడాన్ని లైంగిక సమస్యగా భావిస్తారు. అయితే మీ విషయంలో మీరు కావాలనుకుంటే స్ఖలించడం లేదా ఆపుకోవడం చేయగలరు కనుక ఇది మీకు సమస్యకాదు. ఉన్న సమస్యల్లా మీ ఆవిడకే!

భర్త రతిలో త్వరగా స్ఖలించినా స్త్రీకి కష్టమే, మరీ లేటుగా స్ఖలించినా కష్టమే. భర్తకి స్ఖలనం త్వరగా జరగనపుడు - రతిలో కొంతసేపటికి ఆమెకి తృప్తి (భావప్రాప్తి) కలిగిపోతుంది. అటుపైన కాస్సేపు రతి భరించడం కొందరు స్త్రీలకి సాధ్యమయినా చాలా మందికది వీలు కాదు. యోని ద్రవాలు ఆరిపోయి మంట పుడుతుంది. అక్కణ్నుంచి మీరిచ్చే ప్రతి స్ట్రోకూ ఆమెకి నరకమే! అందుకే ఆమె గగ్గోలు. పిల్లికి చెలగాటం, ఎలక్కి ప్రాణ సంకటంలా ఉంటుంది.

ఎంతసేపూ మీరూ మీ సామర్థ్యమూ, మీ అవసరమే తప్ప ఎదుటి మనిషివేపు నుంచి కూడా ఆలోచించకపోతే ఎలా? భర్తవల్ల తృప్తి లేదని భార్యలూ, భార్యవల్ల సుఖం లేదని భర్తలూ ఇతరులపట్ల ఆకర్షణ పెంచుకుంటూ పోతే చివరికి మిగిలేది ఎయిడ్స్ లాంటిదేనని మర్చి పోవద్దు. ఎవరికీ అనుకున్నవన్నీ అనుకున్నట్టే దొరకవు, జరగవు. మీరు పరాయి స్త్రీలమీద ఈ కారణంగా మోజుపడినా, వాళ్ళతో కూడా ఇదే సమస్య ఎదురవుతుంది. దాంతోపాటు సుఖవ్యాధులు కూడా! కాబట్టి... ఇంతటితో తృప్తి పడి, ఆమె కూడా బాధపడని విధంగా రతి నిర్వహించుకోండి. సెక్సువల్ల ఆనందం కలగాలే కాని దుఃఖం కాదు కదా!

## నపుంసకుణ్ణయిపోతానా?

**నా వయసు 23 సం॥లు. ఇది వరకు మీ సలహాలవల్ల ప్రయోజనం పొందాను. ఇప్పుడు నా పరిస్థితి రాస్తూ సలహా కోరు తున్నాను. నేనొకసారి మూడ్ లేకున్నా, భయంతో,**

ఆందోళనగా హస్తప్రయోగం చేసాను. ఆ తర్వాతనుంచి అంగ స్తంభనం జరగట్లేదు. గత 4 నెలలుగా యిలా ఉంది. నిద్రలో అప్పుడప్పుడు అంగం గట్టిపడుతోంది. కాని అమ్మాయిని చూసినప్పుడు జరగటం లేదు.

నేను మానసిక వ్యాధులతో బాధపడు తున్నాను. సైకియాట్రీ మందులు సైకియాట్రిస్టు ప్రిస్క్రిప్షన్‌తో వాడుతున్నాను. వారానికి 4సార్లు చేసుకునే హ.ప్ర. యిప్పుడు 4 నెలలుగా లేకపోవడానికి కారణం ఏమిటి? ఇలాగే ఉండిపోతే నేను మానసికంగా నపుంసకుణ్ణి అయిపోతానని భయమేస్తోంది...

-ఎం.ఎస్.,

జ. మీ ప్రశ్నలోనే ఒక దానికి జవాబు కూడా ఉంది. భయంగా, ఆందోళనతో హస్త ప్రయోగం కాని, రతిగాని చేస్తే అవి విఫలమవుతాయి. ఫెయిలవకపోతేనే ఆశ్చర్యపడాలి. ఫెయిలయితే ఆశ్చర్యం లేదు. మీకు జరిగింది అదే. దాన్ని పట్టించుకోకుండా వదిలేస్తే అంతటితో సరి. ఆ ఆందోళన వగైరాలు తగ్గి పోయేక అన్నీ మామూలుగా అయిపోతాయి. అలా కాకుండా ఎందుకిలా అయిందని ఆలోచించినా, ఆందోళన పడినా మీకు జరిగినదే జరుగుతుంది.

అయితే మరో కారణం కూడా మీకు వర్తించవచ్చు. మీరు డిప్రెషన్‌కు లోనయినట్టు, దానికోసం సైకోట్రాపిక్ మందులు వాడు తున్నట్టు మీరు రాసినదాన్ని బట్టి, మీరు జతచేసిన రిపోర్టులు, మందులచీటీలను బట్టీ తెలుస్తోంది. మరి ఈ మందులు కూడా కొందరిలో (అందరిలోనూ కాదు) తాత్కాలికంగా (పెర్మనెంటుగా కాదు) సెక్సు కోరికల్ని అణిచి పెడతాయి. మరో 15 రోజుల్లో ఆ మందులు కోర్సు పూర్తవుతుందన్నారు కదా! ఆ తర్వాత ఆ మందులు ఇంక వాడాల్సిన అవసరం లేకపోతే మీ అంగస్తంభనలు మామూలుగా వచ్చేస్తాయి. ఒకవేళ మందులు ఇంకా ఎక్కువ రోజులు వాడాల్సివస్తే వాటిని మార్పించు కుందురుగాని. మందులు మారిస్తే ప్రయోజనం ఉంటుంది.

నిద్రలో అప్పుడప్పుడైనా అంగం స్తంభిస్తోంది కదా! అది మంచి లక్షణమే. మీ సమస్య మానసిక ఆందోళన వల్లనే కలిగిందన డానికి అదొక ఆధారం.

ఇదేం సమస్య కాదు. దాని గురించి ఆలోచించడం మానేసి చదువో, ఉద్యోగమో - ఏది చేస్తున్నారో దానిపైకి మనసు మళ్ళించండి. అన్నీ వెంటనే సర్దుకుంటాయి.

## స్తంభించడం లేదు

**నా వయస్సు 23 సం॥లు. నాకు 20 సం॥ల వయస్సు ఉన్నప్పుడు ఒక ఆంటీ పిలిస్తే వెళ్ళాను. కాని నేను అక్కడికి వెళ్ళి ఏమీ చేయలేక పోయాను. అంగం ఏమాత్రం స్తంభించలేదు. నిరాశతో ఇంటికి తిరిగి వచ్చాను. ఇంటి దగ్గర అంగం గట్టిపడకున్న అలాగే హ.ప్రయోగం చేశాను. కొద్దిసేపటికి గట్టిపడింది. కాని పది నిమిషాలు హ.ప్ర. చేసినాగాని వీర్యం రాలేదు. వీర్యం రాలేదని కొద్దిగా గట్టిగా చేశాను. అప్పుడు వీర్యం రాలేదు సరికదా అంగం పూరీలా బాగా ఉబ్బింది ఆ రోజునుండి నేటి వరకు నేను అంగస్తంభన సమస్యతో బాధపడుతున్నాను. ఆ రోజు నుండి నాలో Sexual feelings లేవు. Sex Books చదివిన, చూసినగాని అంగం గట్టిపడటం లేదు. రెండుమూడు నెలల తరువాత నాకు స్తంభనాలు స్టార్ట్ అయినాయి. కాని ఉదయం పూట నేటి వరకు నేను లేవగానే గట్టిగా ఉండటం లేదు, నిద్రలో కూడా నాకు మెలకువ రాగానే మెత్తబడుతుంది. మధ్యమధ్యలో నిద్రస్ఖలనాలు కూడా అవుతున్నాయి. ఆ సంఘటన జరగకపూర్వం నాలో విపరీతమైన**

## జంటనగరాల్లో మా ప్రచురణలు దొరుకు చోట్లు

**పంపిణీదార్లు**

**కిన్నెర ఏజెన్సీస్, 1-11-141, శ్యాంలాల్ బిల్డింగ్, బేగంపేట, ఫోన్ : 776 7820**

### హైదరాబాద్

1. విష్ణు న్యూస్ ఏజెన్సీస్, బ్యాంక్ స్ట్రీట్, కోటి సర్కిల్, ఫోన్: 4611176
2. శ్రీ రాందాస్ పాన్‌షాప్, ఖైరతాబాద్, ఫోన్ : 3397278
3. శ్రీ వై. నరసింహ, బుక్‌సెల్లర్, గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన, కోఠి, ఫోన్: 465 2975
4. హనుమంతరావు న్యూస్ ఏజన్సీస్, సునంద హోటల్ లేన్, చిక్కడపల్లి.
6. ఎస్. జగన్, డైమండ్ బుక్‌స్టాల్, ఏక్ మినార్ మసీద్ వద్ద, నాంపల్లి, ఫోన్ : 3205034
7. మురళి బుక్‌స్టాల్, పన్నాలాల్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్, విద్యానగర్, హైదరాబాద్.
8. శ్రీ పాండురంగారావు, న్యూస్ డిస్ట్రిబ్యూటర్, S.No. 5-4-778/1, Bhagwandas Bada, Opp. G. Pulla Reddy Sweet Home, Abids, Hyderabad. ✆ 4737665
9. శ్రీ దామోదర్, దుర్గాభవన్ బుక్‌స్టాల్, నాంపల్లి స్టేషన్‌వద్ద
10. జగదాంబ బుక్‌స్టాల్, ఆర్.సి. రెడ్డి స్టడీ సెంటర్ దగ్గర, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.

### సికింద్రాబాద్

1. ఆల్ఫా బుక్‌స్టాల్, ఆల్ఫా హోటల్ ప్రక్కన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద
2. మాజార్ బుక్‌స్టాల్, చర్చికాంప్లెక్స్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ దగ్గర
3. సుప్రభాత్ డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ బుక్‌స్టాల్, జూబ్లీ బస్‌స్టేషన్, పికెట్

సెక్స్ కోరికలు ఉండేవి. సెక్స్ కోరికలతో సతమతమయ్యే వాడిని. అప్పుడప్పుడు హస్త ప్రయోగం చేసేవాడిని. వీర్యం అంత ఫోర్స్‌గా రావడం లేదు. ఇకపోతే నాకు మా మేనమామ కూతురు ఒకామె ఉన్నది. అమెఅంటే నాకు చాలా యిష్టం. విపరీతమై ప్రేమ. ఆమెకు కూడా నేనంటే ఇష్టమే. మొదటి నుండి నేను ఆమెనే నా భార్యగా ఊహించుకున్నాను. అలాగని నేను ఆమెతోని ఎన్నడూ అసభ్యంగా ప్రవర్తించలేదు. ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలని మనసులో ఉన్న పెళ్ళి చేసుకోలేక పోతున్నాను. పెళ్ళి చేసుకొని ఆ అమ్మాయి జీవితం నా చేతులారా నాశనం చేయలేను.

ఒక **Famous Doctor** ని కలవగా నాకు సెల్డినాఫిల్ ఉన్న టాబ్లెట్స్ రాసారు. దాని పవర్ దాదాపు 12 గం॥లు ఉంటుంది. తరువాత యథాస్థితి. చివరిసారిగా నేనొక ప్రయత్నం చేశాను. ఒక వేశ్యదగ్గరకు వెళ్ళాను. నన్ను నేను చెక్‌చేసుకోడానికి. వెళ్ళేముందు **Sildenafil Tablet** వేసుకున్నాను. ఆరోజు కూడా అంగం అంతగా గట్టిపడలేదు. అలాగే నిరోధ్ తొడిగి అంగప్రవేశం చేశాను. అంగం పూర్తిగా గట్టిపడలేదు.

నాకే విసుగుపుట్టి రూమ్‌కి వచ్చేశాను. హస్త ప్రయోగం చేశాను. అప్పుడుకూడా అంగం పూర్తిగా గట్టిపడలేదు. వెంటనే అంగం బాగా వాచినది. నొప్పి కూడా కలిగింది. ఆ సంఘటనతో నాకు జీవితంమీద విరక్తి పుట్టినది. చివరి ప్రయత్నంగా మీకు ఉత్తరం రాస్తున్నాను. నా సమస్యకు పరిష్కార మార్గం ఉన్నదా లేదా. మీరిచ్చే సమాధానంపై నా జీవితం ఆధారపడి ఉన్నది. నేను మిమ్మల్ని ఒకసారి సామర్లకోటలో డెరెక్ట్‌గా కలవాలను కుంటున్నాను. నా అనుమానం హ.ప్ర. చేసినపుడు నా అంగంలోని నరాలు దెబ్బతిని ఉంటాయని. లేదా అంగంలోని సూక్ష్మనరాలు పాడైపోయినాయని నా అనుమానం సార్. ఒకవేళ అలా జరిగితే దీనికి పరిష్కారం ఉండదు కదా. జీవితంలో నేను చేసిన ఒకే ఒక పొరపాటు అది. దానికి నేను ఇప్పుడు శిక్ష అనుభవిస్తున్నాను. నా జీవితం చేతులారా నేనే నాశనం చేసుకున్నాను.

-పి.,

జ. *'జీవితాన్ని చేజేతులా పాడుచేసు కున్నానని'* మీరు ఒకందుకు దుఃఖపడు తున్నారు. కాని మీకు తెలీకుండా మరోలా పాడు చేసుకుంటున్నారు.

హ.ప్ర. వల్ల ప్రమాదం, నష్టం ఏమీ లేవుగాక లేవు. కాని అతిగా ఆందోళన పడిపోవడం, ఆందోళనగా ఉన్నప్పుడు సెక్సు చేయడం, హ.ప్ర. చేసి చూసుకొని టెస్టు చేసుకోడం - ఇవి మీలో సెక్సు సమస్యలు కలిగిస్తాయి. అన్నిటికన్నా ప్రమాదం ఏంటంటే వేశ్యా సంపర్కం. అంతకి మించిన ప్రాణహాని ఇంకోటిలేదు. నిరోధ్‌లు కూడా ఒకోసారి ఫెయిలవుతాయి కాబట్టి వాటిని నమ్ముకుని అలాంటి పిచ్చిపని చెయ్యొద్దు.

ఇంతకు ముందు పాఠకునికిచ్చిన జవాబు కూడా చదవండి. అంగ స్తంభనం సరిగా (గట్టిగా) జరగడానికి కేవలం నరాలూ, టిష్యూలూ బాగుంటే సరిపోదు. వాటిని సరిగా పనిచేయించేది మనసే. అది బాగులేకపోతే మీ పరికరం ఎంతగొప్పదైనా పనితనం ఉండదు. అంచేత ముందు మీ మనసుకి చికిత్స చెయ్యాలి. దానికి సైకోథిరపీ అవసరం. స్వయంగా సంప్రదించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. తప్పకుండా రండి. ఇది మీరు తెచ్చిపెట్టుకున్న సమస్యేగాని ఉన్న సమస్య కాదు తేలికగానే పోతుంది.

ప్రేమించిన మేనమరదలి జీవితం మీరు పెళ్ళి చేసుకుంటే నాశనమవదు, చేసుకోక పోతేనే పాడవుతుంది - మీమీద మనసు పెంచుకుంది కాబట్టి! సైకోథిరపీ అయిన తర్వాత పెళ్ళాడి హాయిగా ఉండండి.

అన్నట్టు హ.ప్ర. చేసినప్పుడు రెండు సందర్భాల్లో అంగం వాచిపోయిందన్నారు. అది 'ఫేరాఫైమోసిస్' కావచ్చు డాక్టర్‌కి చూపించుకుని సుంతీ (అవసరమంటే) చేయించుకోండి.


**ఇంటర్నెట్ ద్వారా అభిసారిక చందా కట్టవచ్చు!**
**మా ప్రచురణలకి ఆర్డరివ్వవచ్చు!**



మీరు ఇంటర్నెట్ ద్వారా సొమ్ము చెల్లించి అభిసారికకు సం॥ర చందా, శాశ్వత చందా మొ॥వి కట్టవచ్చు. అలాగే రాంషా-శిరీష ప్రచురణలు ఆర్డరివ్వవచ్చు. అందుకోసం మీరు చేయాల్సిందల్లా

**http://www.sexualcounselling.com/publications.html**

అనే వెబ్‌పేజీకి వెళ్ళి మీకు కావలసిన పుస్తకాలు, చందా మొ॥ వాటిని ఎంపిక చేసుకొని క్రెడిట్ కార్డుద్వారా కాని, **ICICI, CITIBANK, HDFC** మొ॥ బ్యాంక్‌లకు చెందిన ఎకౌంట్ల నుంచి ట్రాన్స్‌ఫర్ ద్వారా కాని ఆర్డరివ్వవచ్చును.



**మావద్ద లభించే ఇతర రచనలు**

**క్రాంతికార్**

| | |
|---|---|
| మనసే ఒక పూలతోట | రు. 60 |
| వ్యక్తిత్వ వికాసం | రు. 50 |
| మానకిస జబ్బులనుండి బయటపడ్డం ఎలా? | రు. 60 |
| సంసారం - సైకాలజి | రు. 30 |
| సక్సెస్ | రు. 75 |
| క్రాంతికీయం | రు. 40 |
| హలో బావున్నారా? | రు. 50 |
| చదువుల్లో అద్భుతంగా రాణించడం ఎలా? | రు. 40 |

**పోలిశెట్టి బ్రదర్స్**

| | |
|---|---|
| పురాణాల్లో సైన్స్ | రు. 60 |
| జనవరి ఫస్ట్ Vs ఉగాది | రు. 20 |
| శ్రీ కృష్ణగీత | రు. 40 |

**డా॥ యర్రా**

| | |
|---|---|
| సెక్స్ ఎడ్యుకేషన్ | రు. 50 |

**బోనిగల రామారావు**

| | |
|---|---|
| అంటరాని జాతుల చరిత్ర | రు. 40 |

కావలసిన వారు పుస్తకాలను ఆర్డరిస్తూ కొంత సొమ్ము ఎడ్వాన్సుగా పంపాలి.

**రాంషా-శిరీష పబ్లికేషన్స్,**
40, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట - 533 440.

## హెచ్.ఐ.వి.పై అనుమానాలు

ప్ర. నాకు HIV మీద కొన్ని అనుమానాలున్నాయి. వాటిని తీర్చగలరని కోరుతున్నాను.

➤ **HIV ఉన్న వ్యక్తిని దోమ కుట్టిన తరువాత వెంటనే వేరొక వ్యక్తిని కుడితే HIV వస్తుందా? అలాగే దోమకి కూడా AIDS వస్తుందా? ఆ దోమ ఎన్ని రోజులు బ్రతుకుతుంది?**

➤ **HIV ఉన్న వ్యక్తికి వేసిన సిరెంజి, నీడిల్‌పైన HIV వైరస్ ఎన్ని రోజులు నిల్వ ఉంటుంది?**

➤ **HIV ఉన్న వ్యక్తి వాడిన బ్లేడుమీద కూడ ఎంతవరకు వైరస్ నిల్వ ఉంటుంది?**

➤ **HIV పాజిటివ్‌గల వ్యక్తి బ్లడ్ నేలపైన కాని, బల్లపైన కాని పడితే కొంతసేపటికి ఆరిపోతుంది కదా? అప్పుడు కూడా HIV క్రిమికి జీవం ఉంటుందా?**

➤ **అప్పుడప్పుడు అజాగ్రత్త వల్ల నాకు వేరే వాళ్ళ నీడిల్స్ గ్రుచ్చుకుంటాయి. అప్పుడు నాకు చాలా భయం వేస్తుంది. ఎందుకంటే వారికి ఏ రోగం ఉందో తెలియదు కదా? అలా గ్రుచ్చిన వెంటనే ఏమన్నా లోషన్‌గాని, మెడిసిన్‌గాని రాసుకోవడానికి ఉన్నాయా? ఉంటే తెలుప గలరు.**

➤ **HIV పాజిటివ్ వ్యక్తికి గుచ్చిన నీడిల్ మన శరీరంపై అంటే కాలు క్రింద తోలుపైన గుచ్చుకుంటే HIV వస్తుందా? అంటే అక్కడ కొంత వరకు రక్తం రాదుకదా? అలాగే చేతిపైన గ్రుచ్చినా వస్తుందా?**

➤ **HIV పాజిటివ్ వ్యక్తి రక్తంలో HIV వైరస్ ఉంటుంది. కాని అతనిని ఓరల్‌గా ముట్టుకుంటే - అంటే అతడు వాడిన పళ్ళెం మనం వాడితే మనకు HIV ఎందుకు రాదు? అతడు మనల్ని పళ్ళతో కొరికినా, గోళ్ళతో రక్కినా HIV వస్తుందా?**

➤ **రతి జరిపిన వెంటనే సుఖవ్యాధులు రాకుండా ఏమన్నా మెడిసిన్స్ లేవా? ఏంటిబయోటిక్స్ వాడవచ్చా? అలాంటివి ఉంటే HIV ని కంట్రోల్ చేయవచ్చు కదా?**

**బి.టి., రామగుండం.**

జ. దోమల ద్వారా HIV ఒకరి నుంచి ఒకరికి వ్యాపించదు. కారణం 1) దోమ మనిషిని కుట్టి వారి నుంచి రక్తం పీలుస్తుందే కాని మనిషి లోనికి రక్తం ఎక్కించదు. 2) దోమ తదితర కీటకాల శరీరాల్లో HIV క్రిములు బ్రతకలేవు.

## HIV సోకకుండా ప్రికాషన్స్

వైద్యరంగంలోని వ్యక్తులు, ముఖ్యంగా పేరామెడికల్ స్టాఫ్, లేబరేటరీ టెక్నీషియన్సు, నర్సులు మొ॥వారు ఈ దిగువ జాగ్రత్తలు పాటించడం అవసరం. పేషెంటుకి HIV ఉందా లేదా అనే దానితో నిమిత్తం లేకుండా ఈ జాగ్రత్తలు పాటిస్తే HIV సోకదు.

☛ రక్తం, వీర్యం, యోనిద్రవాలు, ఇతర శరీర ద్రవాలు తాకడం, ప్రమాదవశాత్తు ఒంటికి అంటడం జరగకుండా గ్లోవ్స్ వాడండి. పరీక్ష చేసేక గ్లోవ్స్‌తో సహా చేతుల్ని శుభ్రంగా సబ్బుతో కడుక్కోండి.

☛ ప్రమాదవశాన్న ఏ శరీరద్రవమైనా మీ చేతికీ, ఒంటికీ అంటితే తక్షణం ఆ భాగాలని ఎక్కువ నీళ్ళతోనూ సబ్బుతోనూ కడిగెయ్యండి.

☛ మీ ఒంటికి ముఖ్యంగా చేతులకి - గాయాలు, Cuts, పుళ్ళు, రాష్ మొ॥వి ఉంటే వాటిని వాటర్ ప్రూఫ్ ప్లాస్టర్‌తో కవర్ చెయ్యండి.

☛ లేబరేటరీ బల్ల, డ్రెస్సింగ్ చేసే బల్ల లేదా ప్రదేశం వీటిని ఎప్పటికప్పుడు డిసిన్ఫెక్టెంట్ ద్రవంతో శుభ్రం చేసెయ్యండి.

☛ ఎండిపోయిన రక్తం, చీము మొ॥వాటిని శుభ్రం చేయడానికి సర్జికల్ స్పిరిటు వాడకండి. చేతులు తుడుచుకోవడానికి కూడా స్పిరిట్ సరైనది కాదు. అది అతి త్వరగా ఆరిపోవడంతో HIV ని చంపలేదు.

☛ పేషెంటు రక్తం మొ॥ ద్రవాలు లేబరేటరీలో/ఆస్పత్రిలో చిమ్మినపుడు వాటిపై డిసిన్ఫెక్టెంట్ ద్రావణాన్ని ఎక్కువగా వేయండి. ఆ తర్వాత వాటిని క్లీన్ చేయించి, మరల నేలను డిసిన్ఫెక్టెంట్‌తో మరోసారి వొత్తించండి.

☛ శుభ్రం చేయడానికి వాడిన గుడ్డలు మొ॥ వాటిని తిరిగి వాడాలంటే క్లోరిన్ ద్రావణం లేదా బ్లీచింగ్ ద్రావణంలో నానబెట్టాలి. దూది మొ॥వాటిని తాత్కాలికంగా ఓ తొట్టెలో వేసి సాయంత్రం అన్నీ కలిపి వాటిని తాకకుండా తగలబెట్టాలి. లేదా పాతిపెట్టాలి.

☛ ఇంజెక్షన్ సూదులని వాడేక వాటిని వంచడం, తిరిగి ప్లాస్టిక్ మూత పెట్టడం చెయ్యవద్దు. అలా చేస్తే తప్పనిసరిగా ఎప్పుడో అప్పుడు ఆ సూదులు మీకు దిగబడతాయి. వాటిని బ్లీచింగ్ వాటర్ వేసిన తొట్టిలోకాని, డబ్బాలో కాని పడెయ్యండి. వాటన్నిటినీ పోగేసి తగలబెట్టండి.

☛ చికిత్సకి వాడే ప్రతి పరికరాన్ని శ్రద్ధగా స్టెరిలైజ్ చేయించండి. వేణ్ణీళ్ళలో ముంచి తిరిగి వాడటం, స్పిరిట్‌తో సూదిని శుభ్రం చేసి తిరిగి వాడటం చేయవద్దు.

☛ రోజుల పాపాయిలకి టీకా ఇంజెక్షన్లు చేసేటప్పుడు కొందరు పేరామెడిక్స్ ఒకే సూదిని అనేక మందికి వాడెయ్యటం హెల్త్ కేంపుల్లో అక్కడక్కడా జరుగుతోంది. అది ప్రమాదకరం. పసిపిల్లల్లో కొందరు HIV తోనే పుట్టడం జరుగుతుంది లేదా ఇతర సంక్రామ వ్యాధుల (హెపటైటిస్ బి, సి, సిఫిలిస్, హెర్పిస్...మొ॥) ఉండొచ్చు.

☛ ఇంజెక్షన్ సూదుల్ని సిరింజి నించి తీసిపారేసే ముందు, వాటిలోకి క్లోరిన్ ద్రావణాన్ని ఒకటి రెండుసార్లు పీల్చి, వదలి - ఆ తర్వాత సూది తొలగించడం ముఖ్యం.

☛ సర్జికల్ పరికరాలని 20 ని॥లపాటు ఆటోక్లేవ్ పరికరంలో 15 lb/m$^2$ ప్రెషర్‌లో స్టెరిలైజ్ చేయాలి. ఆటోక్లేవ్ లేనివారు ప్రెషర్ కుక్కర్‌ని అందు నిమిత్తం వాడవచ్చు లేదా స్టీమ్ స్టెరిలైజర్లు వాడవచ్చు.

☛ లేదా 170$^0$c వద్ద 2 గంటలపాటు ఓవెన్‌లో ఉంచాలి.

☛ ESR మొ॥ పరీక్ష చేసేవారు రక్తాన్ని, శరీర ద్రవాలను పిప్పెట్టులోకి నోటితో పీల్చకూడదు. రబ్బరు తిత్తి సహాయంతో మాత్రమే పీల్చాలి. (పేషెంటుకి చిన్న గాయమైతే చటుక్కున నోటితో చప్పరిస్తారు స్నేహితులు. అలాంటి పని చేయకూడదు)

☛ డెలివరీ చేసేటప్పుడు, రక్తం చిమ్మే ఆపరేషన్లకు అటెండయ్యేటప్పుడు డాక్టర్లతోపాటు చుట్టూ ఉండే మిగతా హెల్పింగ్ స్టాఫ్ కూడా గౌను, మాస్కు, కళ్ళని పూర్తిగా కప్పే కళ్ళద్దాలు, గ్లోవ్స్ ధరించి ఉండాలి.

ఈ జాగ్రత్తల వల్ల HIV ప్రమాదవశాత్తూ ఆరోగ్య కార్యకర్తలకి సోకకుండా ఉంటుంది.

అవి మానవ శరీరంలోనే బ్రతుకుతాయి. HIV వల్ల దోమకేం నష్టం లేదు. HIV లు హాయిగా పరమాన్నంలా జీర్ణమైపోతాయి.

➤ సిరెంజి, నీడిల్, బ్లేడు, నేల, బల్ల... ఇలా వేటిమీదనైనా HIV పాజిటివ్ రక్తం అంటితే ఆ రక్తం ఇంకిపోగానే లేది ఎండిపోగానే HIV క్రిములు చనిపోతాయి. లేదా డెట్టాల్, ఫినాయిల్, బ్లీచింగ్ లోషన్, సెటావ్లాన్, సేవ్లాన్ లాంటి లోషన్లలో ముంచితే చనిపోతాయి. రక్తం పచ్చిగా ఉన్నప్పటికీ HIV లు బయటి వాతావారణంలో (అంటే మానవ శరీరం బయట) ఎక్కువ కాలం బ్రతికి ఉండలేవు. అయినప్పటికీ తడిగా ఉన్నంతసేపూ ఆ రక్తాన్ని రిస్కుగానే పరిగణించాలి.

పేషెంట్లకి వాడే నీడిల్స్‌ని చాలా జాగ్రత్తగా హేండిల్ చెయ్యాలి. వాటిని తిరిగి ప్లాస్టిక్ కేప్‌లోకి గుచ్చే ప్రయత్నం చేయకూడదు. వాడిన నీడిల్‌ని వంచే ప్రయత్నం కూడా చేయవద్దు. బ్లీచింగ్ లోషన్ వేసిన బకెట్లో పారెయ్యండి. ఆఖర్న వాటిని (తాకకుండా) నేలలో లోపలికంటా పాతిపెట్టండి. HIV ఉందా లేదా అని కాకుండా ప్రతి పేషెంటు విషయంలోనూ "యూనివర్సల్ ప్రికాషన్స్" పాటించండి. అంటే ఏమిటో 37వ పేజీలోని బాక్సులో వివరించాం చదవండి. ఒకవేళ ప్రమాదవశాన్న పేషెంటు సూది గుచ్చుకుంటే HIV నిపుణుని సంప్రదించి చికిత్స తీసుకోండి.

➤ అరికాలికి-ముఖ్యంగా మడమకి చర్మంలో స్పర్శ ఉండదు. రక్తనాళాలు కూడా కొంత లోపలికి ఉంటాయి. కాబట్టి పై పొరకు HIV రక్తం అంటిన నీడిల్ గుచ్చుకుంటే రిస్కు స్వల్పమే. కాని నీడిల్ ఏ భాగంలో దిగుతుందో ఎంత లోతు దిగుతుందో సూక్ష్మరక్త నాళాలు ఏమున్నాయో తెలీదుకదా!

➤ HIV పేషెంటు శరీరంలో గాయం, పుండు లేనిచోటుని ఓరల్‌గా తాకితే ఏమీ నష్టం లేదు. ఆ వ్యక్తి వాడిన ప్లేట్లు, కప్పులు, గ్లాసులు ఇతరులు వాడితే ఏం కాదు. HIV సోకదు. HIV పాజిటివ్ వ్యక్తులు గోళ్ళతో రక్కినా HIV సోకదు. అయితే పళ్ళతో కొరికితే థియరిటికల్‌గా కొంత రిస్కు ఉంటుంది. ఆ కొరుకుడువల్ల రక్తం కారితేనూ, ఆ HIV పేషెంటు చిగుళ్ళ నుంచి, దంతాల నుంచీ రక్తం కారుతుంటేనూ రిస్కు ఉంటుంది.

➤ రతి జరిపిన వెంటనే సుఖవ్యాధులు రాకుండా చేసే మందులేం లేవు. HIV కి అసలే లేవు.

## రతిలో వైఫల్యానికి షుగర్ కారణమా?

**నా వయస్సు 43 సం॥లు. నాకు 10 సం॥ క్రిందట షుగర్ వ్యాధి వచ్చింది. సం॥ నుండి నా అంగం స్తంభించుట లేదు. కావున యోని ప్రవేశం జరుగుట లేదు. వ్రేలుతో చేద్దామనుకుంటే నా భార్య ఒప్పుకొనుట లేదు. గోరు గుచ్చుకుంటుందని భయపడుతుంది. నా భార్యను సుఖపెట్టే మార్గాలు ఏవైనా ఉంటే తెలియజేయండి.**

**మే 2002 అభిసారికలో రతిలో వైఫల్యానికి షుగర్ కారణమా? అనే ప్రశ్నకు మీరు ఇచ్చిన జవాబులో "స్తంభన వైఫల్యానికి వీనస్ లీకేజికూడా ఓ ముఖ్య కారణం. దీనికి వయాగ్రా సరిగా పనిచేయదు" అని వ్రాసారు. అంటే ఏమిటి? అలాంటప్పుడు వేక్యూం స్తంభన పరికరం వాడటం ఉత్తమం అని వ్రాసారు. వేక్యూం స్తంభక పరికరం ఎలా**


## ఈ దిగువ చోట్ల రాంషా-శిరీషా ప్రచురణలన్నీ దొరుకుతాయి

| | | |
|---|---|---|
| **ఆసిఫాబాద్** | : | ఎస్.దత్తాద్రి, RTC బుక్ స్టాల్, అదిలాబాద్ జిల్లా. |
| **హోసూరు** | : | మిని బుక్ హౌస్, వినాయక గుడి పక్కన, నేతాజీ రోడ్ |
| **కామారెడ్డి** | : | గౌతమ్ కుమార్, పాత బస్టాండ్ |
| **గుంతకల్** | : | 1. చౌడేశ్వరి జనరల్ స్టోర్స్ అండ్ బుక్‌సెల్లర్స్, SLVరోడ్డు<br>2. ఎస్.ఎ.కె. న్యూస్ ఏజన్సీ, ప్రొ॥ ఎస్.ఎమ్.భాషా. |
| **నిజామాబాద్** | : | 1. శ్రీ దుర్గా బుక్‌హౌస్, RTC బస్టాండ్<br>2. లలితా బుక్‌స్టాల్, RTC బస్టాండ్ |
| **ఆర్మూరు** | : | ఆర్మూర్ బుక్‌హౌస్, RTC బస్టాండ్, ఫోన్:221405 |
| **ముంబాయి** | : | 1. శ్రీ సరస్వతి బుక్‌డిపో, వర్లీ బి.డి.డి చాల్ 106 ఎదుట<br>2. పి.యస్.కథిరేసన్, పోస్టాఫీస్ ఎదురుగా, భండార్కర్ రోడ్ |
| **భీవండి** | : | శ్రీ కె. రాజకుమార్, నెం.102/ఎ,<br>ఆశిష్ టాకీస్ వద్ద, పద్మానగర్. |
| **వరంగల్** | : | శ్రీ టి. మల్లేశం, కూరగాయల మార్కెట్ వీధి,<br>ఫోన్ : 562887 |
| **కరీంనగర్** | : | గణేష్ బుక్‌స్టాల్, కళాభారతి ఎదురుగా, ఫోన్ : 241854<br>గణేష్ బుక్‌స్టాల్, RTC బస్టాండ్, ఫోన్ : 241854 |
| **సూరత్** | : | సుప్రీమ్ బుక్‌స్టాల్, గిరిరాజ్ నగర్, లింబాయత్ |
| **రామక్రిష్ణాపూర్** | : | డి. లింగయ్య, హిందూ ఏజెంటు |
| **ధర్మపురి** | : | బండి శ్రీనివాస్, న్యూస్ ఏజెంట్ |
| **న్యూ కాండ్ల** | : | K. Raju, Royal Cool Drinks,<br>Bapat Bazar, Shop 102 |
| **విశాఖపట్నం** | : | శ్రీ కనకమహాలక్ష్మి బుక్ సెంటర్,<br>షాప్ నెం. 23, RTC బస్టాండ్, ఫోన్ : 2549341 |
| **బాబినా కేంట్** | : | ములక్‌రాజ్, రైల్వే స్టేషన్ వద్ద |
| **కొహెడ** | : | జి. భాస్కర్ పాన్ షాపు, బస్‌స్టాండ్ |
| **పాలకొల్లు** | : | వెరైటి బుక్‌స్టాల్, బస్‌స్టాండ్ దగ్గర |
| **సంగారెడ్డి** | : | శ్రీ సాయి బుక్‌హౌస్, ఆర్.టి.సి. న్యూ బస్టాండ్ |
| **బెల్లంపల్లి** | : | సుభాష్ ఆటో స్టోర్స్, బెల్లంపల్లి |
| **చీరాల** | : | ఎ.వి. నారాయణ, రైల్వే బుక్‌స్టాల్ |
| **రాయదుర్గ్** | : | శ్రీ గజానన బుక్‌స్టాల్, Main Bazaar, ప్రొ.<br>రామాంజనేయులు |
| **బెజ్జంకి** | : | శ్రీ సత్యలక్ష్మి బుక్‌స్టాల్ & జనరల్ స్టోర్స్ |
| **సి.సి.సి. నాస్‌పూర్** | : | జి. మహేందర్, ఫోన్ : 08736 - 238984 |
| **మార్టూర్** | : | ఎన్.ఎస్. కోటేశ్వరరావు, మెయిన్‌రోడ్ |

**వాడాలి. ఎక్కడ దొరుకుతుంది. దయచేసి చెప్పండి.**

**-మీ అభిమాన పాఠకుడు.**

జ. ముందుగా మీరొక యూరాలజిస్టునో, ఏండ్రాలజిస్టునో, వైద్యశాస్త్ర పట్టా కలిగిన సెక్సు థిరపిస్టునో కలిసి మీ అంగస్తంభన వైఫల్యానికి కారణం ఏమిటో పరీక్ష చేయించుకోండి. అది మానసికమైతే కౌన్సిలింగు లేదా సెక్స్‌థిరపీ సరిపోతాయి.

డయాబిటిస్ వల్ల కలిగిన స్తంభనలోపమైతే అది న్యూరోజెనిక్‌కాని, మైక్రాంజియోపతిక్ కాని అవుతుంది. లేదా ఎథిరోస్క్లీరాసిస్ కూడా ఓ కారణం కావచ్చు. వీటన్నిటికీ ఔషధ చికిత్స ఉంది. సిల్డినాఫిల్ సిట్రేటుగాని దాని సారుప్యాలుగాని చాలామందికి చక్కటి ఫలితాలిస్తున్నాయి. సిల్డినాఫిల్ మీకివ్వచ్చో, కూడదో మీ డాక్టరు నిర్ణయిస్తారు.

ఇక వీనస్ లీకేజి ఉంటే (అది డయాబిటిస్ వల్ల కలగదు) వేక్యూం స్తంభక పరికరం వాడవచ్చు. లేదా అంగంలో స్తంభన పరికరం (ప్రోస్థసిస్) పెట్టించుకోవచ్చు. వేక్యూం పరికరం ధర సుమారు 8000 నుంచి 15000 వరకూ ఉంటుంది. చాలామందికి వేక్యూం పరికరంతో స్తంభన సమస్య తీరుతోంది. ప్రోస్థసిస్ ఆపరేషన్ రమారమి 15000 నుంచి 40000 మధ్యలో అవుతుంది. ఏండ్రాలజిస్టులు చేస్తారు.

మీ భార్యకు మీరు యితరత్రా అనేక పద్ధతుల్లో భావప్రాప్తి సుఖాన్ని కలిగించవచ్చు. నోటి పెదవులతో, నాలుకతో, చేతి వేళ్ళతో (యోని ప్రవేశం చేయకుండా) యోని శీర్షాన్ని, ఇతర కామాంగాలను ప్రేరేపిస్తూ తృప్తి కలిగించవచ్చు. గోళ్ళుగుచ్చుకోకుండా బాగా కురచగా కత్తిరించుకుని, అవసరమైతే రెండు మూడు వేళ్ళకి గ్లోవ్స్ తొడుక్కుని, జారుడు పదార్థం పట్టించుకొని వేళ్ళతో రతి చేయ వచ్చును. భార్యాభర్తలు సెక్సుసుఖాన్ని అనుభ వించడానికి "ఒకే పద్ధతి ఉండాలి" "ఫలానాదే సరైన పద్ధతి..." అనుకోకుండా ఉంటే ఇద్దరికీ యిష్టమైన ఏ పద్ధతిలోనైనా సుఖాన్ని పొందవచ్చు.

## అలా చేస్తే వ్యాధులొస్తాయా?

**ప్ర. యోని చూషణం వల్ల కేండిడియాసిస్ వ్యాధి నోటికి వస్తుందా? ఈత కొలను (స్విమ్మింగ్ పూల్‌లో) రతి జరుపుకుంటే జననాంగ వ్యాధులు వస్తాయా?**

**-భోపాల్.**

జ. కేండిడియాసిస్ అనేది ఫంగస్ వ్యాధి. అది జననాంగాలకి ఉంటే జననాంగ చూషణం ద్వారా నోటికి కూడా వస్తుంది. స్త్రీ పురుషులిద్దరిలో ఒకరికి ఏ వ్యాధి లక్షణాలూ పైకి కనబడకపోయినా ఒకరికి ఉందని ఋజువైతే రెండోవారు కూడా అదే కాలంలో చికిత్స తీసుకోవడం మంచిది. దానివల్ల కేండిడియాసిస్ తొలగిపోయి ఓరల్ సెక్సుని ఆనందించవచ్చు.

ఈత కొలనులోని నీటిని ఎప్పటికప్పుడు మారుస్తూండాలి. పెద్దపెద్ద హోటల్స్‌లో హెల్త్ సెంటర్స్‌లో అలా మారుస్తారు. నీటిలో మైల్డ్‌గా డిసిన్ఫెక్టెంట్ మందు కలుపుతారు. అలా చేయని స్విమ్మింగ్‌పూల్‌లో నిల్వనీటిలోని బాక్టీరియాల వల్ల జననాంగ వ్యాధులు రావచ్చు. అంతే తప్ప స్విమ్మింగ్ పూల్‌లో సెక్సు హానికరం కదు. ఒకొక్కరికి పూల్‌లోని సహజ జారుడుద్రవాలను పోగొట్టి రతిలో మంటపుట్టిస్తుంది. అది వ్యాధి కాదు. ఏది ఏమైనా స్విమ్మింగ్‌పూల్ సెక్సువల్ల వ్యాధి అని అనుమానం కలిగే ఇబ్బందులెదురైతే డాక్టరుకి చూపించుకోవాలి.





ఈనాటి దంపతులలో పరిపూర్ణమయిన ప్రేమ, సంతృప్తి, సుఖమూ కలగటానికీ, తద్వారా ఆ దంపతులు ఒకరిలో ఒకరు లీనమై, ఏకమై స్వర్గ సామ్రాజ్యాన్ని సాధించటానికీ అవసరమయిన ఉపాయాలు ఈ గ్రంథంలో ఉన్నాయి.

స్త్రీలకు ప్రత్యేక సలహాలతో!!

 రు. 40/- లే



**ఈ దిగువ అభిసారిక బ్రాంచిల ద్వారా పాఠకులు మా ప్రత్యేక ప్రచురణలు, కౌన్సిలింగ్, సెక్స్ ఇన్ఫెర్టిలిటీ చికిత్సలుపొందవచ్చును.**

**హైదరాబాద్**

**డా॥ టి. కళావతి, డా॥ టి. కృష్ణమాచారి**
అభిసారిక కౌన్సిలింగ్ సెంటర్
1-11-141, స్టీఫెన్స్ స్కూల్ వెనుక,
బేగంపేట, హైదరాబాద్ - 16
(శ్యామ్‌లాల్ బిల్డింగ్ బస్టాపులో సిటీబస్ దిగాలి)
ఫోన్: 040 - 2776 7820

**మెట్‌పల్లి**

**డా॥ జి. రాజరత్నాకర్,**
అభిసారిక కౌన్సిలింగ్ సెంటర్
రాజకళామందిర్ వద్ద, (ఫోన్ :2225422)

**జగిత్యాల**

**డా॥ జి. ధనుంజయ**
అభిసారిక కౌన్సిలింగ్ సెంటర్, రాంబజారు,
(ఫోన్:222567)

**వరంగల్**

**శ్రీ టి. మల్లేశం**
కూరగాయల మార్కెట్‌వద్ద, స్టేషన్‌రోడ్,
ఫోన్ : 2562887

**చిగురుమామిడి**

**డా॥ ఎ. శంకర్**
లలిత క్లినిక్, బస్టాండ్ రోడ్
ఫోన్ : 08721-257323

**ముంబాయి**

**శ్రీ అల్లె నారాయణ**
వర్లీ బి.డి.డి. చాల్ నెం.60, రూమ్:27
1వ అంతస్తు, ముంబాయి - 400 018.
అభ్యుదయ బ్యాంకు ప్రక్కన
(బావన్‌చాల్ బస్‌స్టాప్‌లో సిటీబస్ దిగాలి)
ఫోన్ : (022) 490-3945


## దారి చూపండి

**ప్ర. నా వయస్సు 19 సం॥లు. పెళ్ళయి రెండు సం॥ అయినది. పెళ్ళికాక ముందు హస్తరతి అలవాటు ఉండేది. ఒక సం॥ తర్వాత మానివేసాను. నా భార్యకు ఇంద్రియం వెంటనే బయటకు వచ్చేస్తుంది. రజస్వల కాకుండానే**

## సగం ధరకే పాత బంగారం

మా వద్ద ఈ దిగువ పాత అభిసారికలు లభిస్తాయి. వాటి ఖరీదు ఎమ్.ఓ. చేస్తే పోస్టు ఖర్చులకు వి.పి.పి.గా పంపిస్తాము. మనియార్డరు ఫారం అడుగున ఏ సంవత్సరం 'పాత బంగారం' కావాలో స్పష్టంగా వ్రాయండి. పోస్టేజి ఒక సెట్టుకి సర్టిఫికెట్ ఆఫ్ పోస్టింగ్‌లో రు.10. రిజిస్టర్డులో అయితే రు. 25 అదనం. ఆపై ప్రతి సెట్టుకీ రు. 8 పోస్టు ఖర్చులు అదనం.

కొరియర్‌లో పంపాలంటే మీ ఫోన్ నంబరు తప్పని సరిగా రాయండి. కొరియరు ఖర్చు ఒకొక్క సెట్టుకీ రూ.15/- పంపండి.

1996 సెట్ రు. 25
1998 సెట్ రు. 25
1999 సెట్ రు. 25
2000 సెట్ రు. 25
2001 సెట్ రు. 25

**రాంషా-శిరీషా పబ్లికేషన్సు**
40, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట - 533 440


**భార్యవద్ద పడుకుంటే పిల్లలు పుట్టరా? హస్తరతి ఉంటే పిల్లలు పుట్టరా? వీర్యం ఎందుకు బయటకు వస్తుంది? నా భార్య ఎప్పుడూ తృప్తిని ఇవ్వటంలేదని చిరాకు పడుతోంది. నా బాధ అర్థం చేసుకుని సలహా చెప్పండి.**

**- ఎం.ఎస్.**

జ. రజస్వలకు పూర్వమే రతి జరపటం మంచిది కాదు. అయినా దానివల్ల కాని, హ॥ప్ర॥ వల్ల గాని పిల్లలు పుట్టకపోవటం జరగదు. పిల్లలు కలగటానికి మీలో వీర్యకణాల సంఖ్య, వాటి గుణగణాలు సక్రమంగా ఉండాలి. ఆమెలో శారీరక, విధి నిర్వహణ సంబంధ దోషాలు లేకుండా ఉండాలి. మీరనుసరించే రతి విధానాలు మున్నగునవి సక్రమంగా ఉండాలి. అంతా బావుంటే తప్పకుండా పిల్లలు పుడతారు.

చాలా మంది స్త్రీలకు రతి అయిన వెంటనే ఇంద్రియం బయటకు వచ్చేస్తుంది. ఒకొక్క స్త్రీ బీజవాహిక కోణాన్నిబట్టి ఆ విధంగా జరుగుతుంది. అలా రాకుండా 10 నిమిషాల సేపు గర్భాశయపు మూతికి చేరువలో వీర్యం నిలిచి ఉంటే సంతానం కలగడానికి అనుకూలంగా ఉంటుంది.

ఇక మీ భార్య మిమ్మల్ని విసుక్కోవటం విషయం అంటారా? నూటికి 80 మంది భర్తలకున్న దుస్థితే మీకూ ఉంది. అదే రతిశిల్పం పట్ల మీకు అవగాహన లేకపోవటం.

ఓ యంత్రం నడపడమైనా, ఓ సైకిలు తొక్కడమైనా, ఈత కొట్టడమైనా ప్రయత్నం లేనిదే సాధ్యం కాదు. రతిశిల్పం కూడా అలాంటిదే. శ్రద్ధ పట్టి నేర్చుకుంటే భార్యనెలా తృప్తి పరచాలో తెలుస్తుంది. **ప్రణయకళ, కామశ్రీ, దాంపత్య రహస్యం, శీఘ్రస్ఖలనం** చదవండి.

## అంగం చిన్నది, సన్నది

**నా వయస్సు 20 సం॥లు. నేను 12వ ఏటనే సెక్సులో పడ్డాను. అప్పటి నుంచీ ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటూ వచ్చాను. వాళ్ళకి పెళ్ళిళ్ళయిపోవటంతో అప్పటినుంచి ఇప్పటిదాకా హస్తరతి చేసుకుంటూ వచ్చాను. మీ సలహాలు పొంది పెళ్ళి చేసుకున్నాను. 6 నెలలు బాగానే ఉంది. ఆ తర్వాత నాకు చెవిలో చీముపట్టి ఆపరేషను చేయించుకున్నాను. 3 నెలలు ఉన్నాను. తర్వాత నుంచీ నా భార్య ఒక నెల నా దగ్గర ఉంటే రెండు నెలలు పుట్టింట్లో ఉంటుంది. కారణం ఏమిటో తెలీదు. పోనీ నాతో తప్ప ఎవరితోనైనా ఉంటోందా అనుకోడానికి ఆమెది మా వూరే, ఏమో తెలీదు. మా యింటి దగ్గర పని ఎక్కువ ఉంటుంది. వాళ్ళ యింటి దగ్గర ఉండదు. మీరే పరిష్కారం చెప్పండి.**

**నేను మా వూరిలో మొత్తం నలుగురు అమ్మాయిలతో కలిసాను. ఎవ్వరూ ఒక్కసారి తప్ప ఎంత ప్రయత్నించినా రాలేదు. నా భార్య అలా, వీళ్ళతో ఇలా... ఏమిటా అని అనుకుంటాను. నా అంగం పొడవు 6 అం॥. సన్నగా ఉంది. ఇదే కారణమనుకుంటున్నాను. లోపలికి పోయాక లూజుగా ఉంటుంది. ఈ నవమన్యలతో మనిషినైతే ఉన్నానుగాని మనసులేదు. పిచ్చిగా, ఒంటరిగా, దీనంగా ఉంటున్నాను. ఈ వయసులో ఆడవాళ్ళంటే అమృతంలా అందుకోవాలి. ఇలా ఉన్నాను. నాకేదో దారి చూపించండి.**

**-జె.వి., ఎ.ఆర్.**

జ. ఆడవాళ్ళు అంగాన్ని చూసి ప్రేమిస్తారు, కాపురం చేస్తారు అనుకుంటే అది మీ భ్రమే. భర్త నుంచి భార్య (లేదా పురుషుడి నుంచి


The Illustrated
**Dictionary of Sexology**




by
**Dr. DVR Poosha**

**Rs. 150 only**
(incl. of postage)

**Ramsha-Sirisha Publications,**
**40, Indl. Estate,**
**SAMALKOT - 533 440.**
**E.G.Dt. A.P.**
Ph: 0884-2327454

**తెలుగులో 'లా' బుక్స్**

| | |
|---|---|
| హిందూ లా | రు. 100/- |
| పంచాయతిరాజ్ చట్టం | రు. 250/- |
| విల్లు రాయటం ఎలా? | రు. 60/- |
| డాక్యుమెంట్సు రాయటం ఎలా? | రు. 60/- |
| పంచాయతీసెక్రటరీ రూల్సు | రు. 50/- |

ఇంకా మరిన్ని 'లా' బుక్స్ కలవు
మీ ఆర్డర్లు పంపాల్సిన చిరునామా:

**శ్యామలా పబ్లికేషన్స్**
టి.టి.డి. మండపం వీధి,
కాకినాడ-1 ☎ 2375208

స్త్రీ) కేవలం కామ సంతృప్తినే ఆశించదు. అంతకన్నా ముఖ్యమైనవి ప్రేమానురాగాలు. ప్రేమ, అభిమానం, ఆదరణ ఉన్నచోట స్త్రీ కామాన్ని త్యాగం చెయ్యగలదు.

మిమ్మల్ని కట్టుకున్న భార్యా, మీరనుభవించిన స్త్రీలూ రెండోసారి మీ దగ్గరకు రావటం లేదంటే మీ ప్రవర్తన, రతి విధానం రెండింటిలోనూ లోపం ఉండి ఉండాలి. వాటిని సరిదిద్దుకుంటే మీ కాపురం చక్కబడుతుంది. కేవలం అంగం పొడవుగా, లావుగా ఉంటే సరిపోదు. దాన్ని ప్రయోగించే విధానం తెలియాలి. మీకీ విషయంలో రతిరహస్యం, నాగరిక దాంపత్యం, ప్రణయకళ, కామశిల్పం చాలా బాగా ఉపయోగపడతాయి. తప్పకుండా చదివి మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోండి. అప్పుడు మీ భార్యయే మిమ్మల్ని అమృతంలా అందుకుంటుంది.

## స్క్వీజ్ టెక్నాలజీ

**ప్ర. రతి విధానంలో స్క్వీజ్ టెక్నిక్, స్టాప్-స్టార్ట్ టెక్నిక్‌ల గురించి వివరంగా, తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.**

**-ఎస్.ఆర్.కె.**

జ. ఈ రెండూ శీఘ్రస్ఖలనాన్ని జయించడానికి అనుసరించే విధానాలండీ! కొంత రహస్యం మీకు పేర్లలోనే తెలిసిపోతుంది.

స్టాప్ స్టార్ట్ పద్ధతిని ప్రపంచానికి పరిచయం చేసి స్త్రీ జాతి రతిసౌఖ్యానికి పునాదులు వేసినాయన డా. జేమ్స్ సిమాన్స్ అనే యూరాలజిస్టు. ఆయన దంపతుల కిచ్చిన సలహా యిది!

ముందు మీ భార్యాభర్తలిద్దరూ శీఘ్రస్ఖలన సమస్యను అధిగమించాలని గట్టి నిర్ణయానికి రండి. ఆ నిశ్చయం మీలో, ముఖ్యంగా భర్తలో ఎంత బలంగా ఉంటే అంత త్వరగా సక్సెస్ కాగలుగుతారు. శీఘ్రస్ఖలనం మగవాడి సమస్య కదా, భార్యతో పనేమిటి అనుకోకండి. ఈ శిక్షణ విజయవంతం కావడానికి భార్య సహకారం కూడా చాలా అవసరం.

మీరు వెల్లకిలా పడుకుని ఉండగా మీ భార్య మీ నడుము వద్దకాని కాళ్ళ మధ్యకాని కూర్చుని చేతితో పురుషాంగాన్ని ప్రేరేపించటం మొదలు పెడుతుంది. (Start చేస్తుంది) మీరు కళ్ళు మూసుకుని ఆ ప్రేరణవల్ల కలిగే సుఖానుభూతులను అనుభవిస్తూ ఉండాలి. ఆ సమయంలో ఇంకే ఆలోచనలూ ఉండకూడదు. ముఖ్యంగా మీ భార్య గురించి, ఆమె మొహంలో ఫీలింగ్సు గురించీ ఏమాత్రం పట్టించుకోకూడదు. ఆమె అంగ ప్రేరణను చేతితో చేయవచ్చు. యిద్దరికీ యిష్టమైతే నోటితోనూ చేయవచ్చు. 1, 2 నిముషాలు అలా ప్రేరేపించేసరికి మీకు స్ఖలనమయ్యే పరిస్థితి మొదలవుతుంది. ఆ సూచన మీకు అర్థమైన మరుక్షణం మీ భార్యకి సంజ్ఞ చేయండి. తక్షణం ఆమె ప్రేరణను 'స్టాప్' చెయ్యాలి. స్ఖలనాన్ని నిరోధించడానికి మీరేమీ ప్రత్యేకించి ప్రయత్నం చెయ్యవద్దు. ఆమె ప్రేరణను ఆపుచేస్తే చాలు.

అలా కొద్ది సెకన్ల విరామం ఇచ్చేసరికి కామోద్రేకం కొంత దిగుతుంది. ఒకోసారి అంగం కొంత మెత్తబడటం జరుగుతుంది. అంతమాత్రాన ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పూర్తిగా స్తంభన చల్లారిపోయే దాకా ఆగకుండా ఆమె మళ్ళీ అంగాన్ని ప్రేరేపించడం మొదలు పెట్టాలి. స్ఖలనం ఆగిపోయిందని మీకు తెలిసాక మీరే ఆమెకు "మొదలు పెట్టమని" సంకేతం ఇస్తే మంచిది.

ఇలా రెండోసారి ప్రేరేపించే టప్పుడు కావలిస్తే మీరు కూడా ఆమె చేతిపై చెయ్యివేసి ఆమె మీ అంగాన్ని ప్రేరేపించే వేగాన్నీ, పద్ధతినీ కంట్రోలు చేయవచ్చు. స్ఖలనానికి సంబంధించిన సెన్సేషను మొదలవుతుం దనగానే మీరు మీ భార్యకు సంజ్ఞ చెయ్యాలి. చివరిదాకా వచ్చేక ప్రేరణ ఆపుచేసినా ప్రయోజనం ఉండదు. చాలా మంది ప్రేరణ సుఖాన్ని పొందుతూ ఆఖరి క్షణందాకా చెప్ప కుండా ఊరుకుని ఇంక ఆగలేక స్ఖలించేస్తుంటారు. అలా చేయకుండా ఉంటేనే ఈ అభ్యాసం విజయవంతమవుతుంది.

ఈ రకంగా 3 సార్లు ప్రేరణ స్టార్ట్ చేసి, స్టాప్ చేస్తూ స్ఖలనాన్ని అదుపు చేసాక నాల్గవసారి స్ఖలించేసుకోవచ్చు. ఆ రోజుకి ఈ ప్రయోగం చాలు. 3వసారి అంగప్రేరణ చేసేటప్పుడు అంగానికి వేజలిన్ పట్టించమని డా॥ హెలెన్ కెప్లాన్ సలహా యిచ్చారు. ఎందుకంటే చేత్తో ప్రేరేపించేటప్పుడు స్ఖలనంపై అదుపు సాధించినా తీరా రతిలో ప్రవేశించాక బీజవాహికా స్పర్శవల్ల ఉద్రేకం అదుపు తప్పి శీఘ్రస్ఖలన సమస్య మళ్ళీ మొదటికొచ్చే ప్రమాదం ఉంది. హస్త ప్రేరణ సమయంలో అంగానికి వేజలిన్ పట్టిస్తే అది బీజవాహిక వాతావరణానికి అంగం తేలిగ్గా అలవాటుపడేలా చేస్తుంది.

సిమాన్స్ స్టార్ట్-స్టాప్ పద్ధతిని రతిలో పాల్గొనకుండానే 4-5 సార్లు అభ్యాసం చేసాక ఈసారి రతిలో పాల్గొనాలి. అప్పటిదాకా నిజరతిలో పాల్గొనకూడదు.

**అడగండి చెబుతాను**



వెల రు. 7
మార్కెట్లో ఉంది...

పాఠకులు తరచుగా అడిగే సెక్సు సమస్యలకు
సందేహాలకు జవాబులతో

అభిసారిక ఏజంట్లందరి వద్దా దొరుకుతుంది.
మీ ఊళ్ళో దొరక్కపోతే మీ ఏజంటుని
తెప్పించమని అడగండి.

**రాంషా-శిరీషా పబ్లికేషన్స్**
**40, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట.**

రతి విధానాలన్నిటిలోకి మగవాడు పై నుండి, స్త్రీ అడుగున ఉండే సామాన్యరతి విధానం పురుషుడిని ఎక్కువగా ఉద్రేక పరిచి త్వరగా స్ఖలనం కలిగిస్తుంది. కనుక స్టాప్-స్టార్ట్ పద్ధతి నేర్చుకునేటప్పుడు మొదటి కొద్ది రోజుల్లోనూ స్త్రీయే పైనుండి విధానం (ఉపరతి) అనుసరించటం మంచిది. కనుక పై నుంచి ఆమె అంగప్రవేశం చేసుకుని సంచలనాలు నెమ్మదిగా యిస్తూంటే, అడుగున మీరు నిశ్చలంగా ఉండిపోతూ రతి అనుభూతిని అనుభవించాలి. మీకు స్ఖలనం కలిగే భావం మొదలైనపుడు సంజ్ఞ చేయగానే ఆమె సంచలనాలు నిలుపుచెయ్యాలి. ఇలా రెండు, మూడుసార్లు స్ఖలనాన్ని నిగ్రహించుకుని 4వసారి స్ఖలించెయ్యవచ్చును. 3-4 సార్లు నిగ్రహించుకుని భావప్రాప్తి పొందినప్పుడు సంతృప్తి స్త్రీ పురుషులిద్దరికీ మామూలుకంటే చాలా ఎక్కువగా లభిస్తుంది.

ఉపరతిలో ఇంద్రియ నిగ్రహం సాధించాక సామాన్యరతి విధానం అనుసరించాలి.

**స్క్వీజ్ విధానం :**

ఈ పద్ధతిలో వేళ్ళతో అంగశీర్షానికి అడుగున రుద్దటం ద్వారా స్ఖలనాన్ని అదుపు చేయటం జరుగుతుంది. ఈ టెక్నిక్ మాస్టర్స్ అండ్ జాన్సన్‌లు ప్రవేశపెట్టారు.

ఇంతకు ముందులాగే అంగాన్ని భార్య ప్రేరేపిస్తుంది. భర్తకు స్ఖలన సమయం ఆసన్నమైనప్పుడు అతను సిగ్నల్ యిస్తే భార్య వెంటనే అంగశీర్షాన్ని స్క్వీజ్ చేస్తుంది. అనగా అతని అంగశీర్షం దిగువన ఫ్రెన్యులంపై బొటన వేలిని శీర్షం పైభాగాన మధ్యవేలినీ, ఉంగరం వేలినీ ఉంచి గట్టిగా నొక్కి వేళ్ళతో వెనక్కి ముందుకీ రుద్దాలి. 5, 6 సెకన్లు అలా రుద్దగానే స్ఖలనం ఆగిపోతుంది. అప్పుడామె ప్రేరణ మళ్ళీ మొదలు పెట్టవచ్చు. రతి సమయంలో స్ఖలనం కాబోతున్నప్పుడల్లా భర్త చటుక్కున అంగం బయటకు తీస్తూ భార్యకు సంజ్ఞ చేయటమూ, ఆమె అంగాన్ని అందుకుని స్క్వీజ్ చెయ్యటమూ జరగాలి.

అంగం హఠాత్తుగా ఉపసంహరించాల్సి రావటంవల్ల యిరువురికీ కొంత యిబ్బంది కలిగే మాటనిజమే. కనుక డా॥ కెప్లాన్ ఈ పద్ధతికే చిన్నమార్పు సూచించారు. పురుషాంగాన్ని బీజవాహిక నుంచి పూర్తిగా బయటకు తీయనవసరం లేకుండా అంగమూలం వద్ద ఇంతకు ముందులాగే స్క్వీజ్ చేస్తే స్ఖలనం కంట్రోలవుతుంది.

ఈ మూడు రకాల పద్ధతులూ ప్రయత్నించి చూస్తే ఏదో ఒకదానితో నూటికి నూరుపాళ్ళూ మగవాళ్ళు శీఘ్రస్ఖలనం అదుపు చేసుకోవచ్చునని చెప్పవచ్చు. మా పాఠకులంతా ఈ విధానాల ననుసరించి సుఖపడవలసిందిగా కోరుతున్నాం. స్క్వీజ్ టెక్నిక్‌కి సంబంధించిన వివరాలు, చిత్రపటాలను "లైంగిక వైద్య శాస్త్రం"లో ప్రచురించాము.

ఇంద్రియ నిగ్రహం సాధించటంకోసం ఇంత శ్రమెవడు పడతాడనుకునే వాళ్ళు తమ భార్యల అసంతృప్తికీ, దుఃఖానికీ, ద్వేషానికి కారకులవుతారని వేరే చెప్పక్కర్లేదు కదా!

## తలెత్తుకోగలనా?

**ప్ర. మేమిద్దరం ప్రేమించుకున్నాము. ఇద్దరం వేరే వాళ్ళ యింటికి వెళ్ళిపోయేవాళ్ళం. ప్రతిరోజూ మాట్లాడుకునే వాళ్ళం. కాని ఆమెను ముట్టుకోనివ్వదు, ముద్దు అన్నా, రతిఅన్నా కూడా భయం. ఒకరోజు అవకాశం వచ్చింది. 30 నిముషాల పాటు లొంగలేదు. చివరకు ఒప్పుకుని చీర విడిచినది. రతి జరపడానికి సిద్ధపడేసరికి నా అంగం వాలిపోయినది. వెంటనే కాళ్ళకు పాతాళం కనిపించినది. ఆమె ఏమండి చేస్తలేరు అని అడిగింది. 5 నిముషాల తరువాత యిలా జరిగినది అని చెప్పినాను. ఇప్పుడే ఇలా జరిగినదా లేక ఫస్టు నుంచి మీకు మగతనము లేదా? అని అడిగినది. ఇంతకు ముందు మంచిగా ఉందని చెప్పాను. ఇంతలో వాళ్ళ నాన్నమ్మ వచ్చి ఆమెను పిలిచింది. భయపడి బెడ్డుమించి**


కామేశ్వరి కథ

ఎన్నిసార్లు చదివినా ఖండకావ్యంలా
మనలనొక అపూర్వ ప్రపంచానికి
తీసుకుపోయే ఈ పుస్తకం...

**అభిసారిక ఏజంట్లందరి వద్దా దొరుకుతుంది. మీ ఊళ్ళో దొరక్కపోతే మీ ఏజంటుని తెప్పించమని అడగండి.**

**మార్కెట్లో ఉంది... వెల రూ. 30/-**









**విడుదలైంది!**

రూ. 40/-

# వాత్స్యాయన కామసూత్రాలు

జగద్విఖ్యాతమైన ఈ గ్రంథాన్ని మహర్షి వాత్స్యాయనుడు సుమారు రెండువేల సంవత్సరాల క్రితం వ్రాశాడు. ప్రతి దంపతులకీ అవసరమైన లైంగిక రహస్యాలెన్నో యిందులో ఉన్నాయి. స్త్రీ పురుష జననాంగ బేధాలు, ముద్దులు, కౌగిలింతలు, రతి విధానాలు, ఉపరతి, ముఖరతి... మొ॥ అంశాలపై వాత్స్యాయనుని సలహాలు చదవండి. ఈ గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ చదివి ఆకళింపు చేసుకుంటారనీ, తద్వారా తమ దాంపత్య జీవితాలలో సుఖ సంతృప్తులను పొందుతారనీ ఆశిస్తున్నాము.

తప్పక చదవండి...

**వెళ్ళిపోయినది. మొదటిసారే నా గతి ఇలా అయినది. నా అంగం ఎందుకు లేవలేదు? అప్పటినుంచి కొద్దికొద్దిగా మరిచిపోయినాను. ఆమెకు ఇప్పుడు పెండ్లి అయినది.**

**ఇప్పుడు ఎవరిని చూసినా నాలో ఏమీ అనిపించడంలేదు. నా అంగం లేచుటలేదు. నేను అందరిలో మొఖము పైకెత్తుకునేలా చేస్తారని ఆశపడుతున్నాను.నాలో మగతనం వస్తుందా?**

**-కె.ఆర్., దుబాయ్.**

జ. దొంగతనం కూడా అందరికీ చేతకాదు బాబూ. సగటు మనిషివి నువ్వు! రహస్యంగా ఎవరింట్లోనో స్వంత భార్యను కలియబోయినా అంగం లేవదు. లేచినా శీఘ్రస్ఖలనమైపోతుంది. ఇంక పరాయి స్త్రీతో రతి సంగతి వేరే చెప్పాలా?

ఎవరైనా వచ్చేస్తారేమోనని భయం ఆ సమయం మీకు ఉందో లేదో కాని కలుసు కోవడమే జరిగి ఉంటే మీరు ఆ అమ్మాయి నానమ్మకి దొరికిపోయి ఉండేవారే కదా! ఎంత అల్లరయ్యేది? అలాంటి భయం వల్లనే పరాయిచోట్ల స్వంత స్త్రీలతో కూడా రతి విఫలమవుతుంది.

పైగా ముద్దుకూడా పెట్టనివ్వని అమ్మాయి డైరెక్టుగా రతికి ఒప్పుకుని చీర, గోచి విప్పిపారేస్తే ఆ నగ్న సౌందర్యం చూసి నీ మనసు చెదిరి పోయిందో, బెదిరిపోయిందో! అది కూడా నీ అంగ వైఫల్యానికి ఒక కారణమే! భాగస్వామి నుంచి ఊహించని చర్యవస్తే చాలామంది మొగాళ్ళు షాకు తింటారు. "నీకు మగతనం ముందు నుంచీ లేదా?" అని ఆవిడ విసిరిన సవాలుతో నీలో మిగిలి ఉన్న కొద్దిపాటి ఆత్మవిశ్వాసం కూడా గాలికెగిరిపోయింది.

దానితో నీకు నపుంసకత్వం వచ్చిందని నిశ్చయానికొచ్చేసావు. ఆ విషయమే అడుగడుగునా జ్ఞాపకం చేసుకుంటున్నావు. ఏ స్త్రీని చూసినా 'నాకెందుకులే' అన్న నిర్లిప్త వైఖరి అలవాటు చేసుకుంటున్నావు. అదే నువ్వు చేసిన తప్పు. ఈ రకం ఆటో సజెషన్ వల్లనే నీ మనసూ, అంగమూ స్త్రీని చూసి స్పందించటం లేదు. వయోసహజమైన కామం నీలో ప్రజ్వరిల్లటం లేదు. "నాకేలోపమూ లేదే! ఏ కారణం వల్లనో ఈ సారి అలా అయి ఉంటుంది. ఇక ముందు బాగానే చేయగలుగు తాను" అని ధైర్యం తెచ్చుకుని ఉంటే ఈ స్థితి నీకు కలగకపోను.

ఇప్పటికైనా మించిపోయింది లేదు. ధైర్యం తెచ్చుకో. నిజంగా నీకొచ్చిన లోపమేమీ లేదు. వెంటనే పెళ్ళి చేసుకుని ఇక ముందైనా సుఖపడు.

## ఇదేం బుద్ధి?

**ప్ర. నాకు 1996లో వివాహం జరిగింది. నాకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు. 1998లో బాలికల పాఠశాలలో ఉద్యోగం దొరికింది. అక్కడ ఒక అమ్మాయిని నేను ప్రేమించాను. అమ్మాయి నన్ను ప్రేమించింది. ఇప్పుడు ఆ అమ్మాయిని విడిచి ఉండలేకపోవుచున్నాను. మేమిద్దరం పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించు కొన్నాం. మా పెళ్ళికి నా భార్య మరియు ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఒప్పుకొన్నారు. కాని ఆ అమ్మాయి అన్నయ్య ఒప్పుకోవటం లేదు. మరియు ఆ అమ్మాయి నేను పెళ్ళిచేసుకోక పోతే చస్తానంటూంది. నాకు పెళ్ళి అయినట్టు ఆ అమ్మాయికి మరియు వాళ్ళ తల్లిదండ్రు లకు తెలుసు. కాకపోతే వాళ్ళు క్రిష్టియన్స్ మేమేమో హిందువులం. నన్నేమి చెయ్య మంటారు. మీ సలహా పాటిస్తాను. దయచేసి మంచి సలహా ఇవ్వగలరు.**

**- జె.ఎస్.కె.**

జ. బళ్ళో పిల్లలకు చదువు చెప్పమని ఉద్యోగమిస్తే మీరు అసలు పాఠాలుమాని, ప్రేమ పాఠాలు మొదలు పెట్టారా? మీకిదేం బుద్ధి బాబూ, పెళ్ళయింది, పిల్లలున్నారు! అభంశుభం ఎరుగని ఆడపిల్లను ప్రలోభ పెట్టి పైగా ప్రేమ అనీ, విడిచి ఉండలేకపోతున్నాననీ ఆక్రోశం ఒకటా? ఆ పిల్ల తల్లిదండ్రులకి మాత్రం అదే గుణం? మూడోపెళ్ళివాడో ముసలి తాతో ఎవరు దొరికితే వాడికి కట్టబెట్టి చేతులు దులుపుకుందామనే చూస్తున్నారు. కనీసం ఆ అమ్మాయి అన్నకైనా వివేకం ఉన్నందుకు అభినందిస్తున్నాను.

ముందు వెనుకలు ఆలోచించకుండా పెళ్ళి చేసుకుంటే జైలుకెడతారు, ఉన్న ఉద్యోగం ఊడుతుంది జాగ్రత్త సుమా! ఇప్పటికేమీ మించిపోలేదు. ఆ అమ్మాయి బ్రతుకామెను బతకనివ్వండి. మీరిక ఆమె జోలికి వెళ్ళకండి.

## స్వయంకృతం

**ఈ మధ్య నేను ఒకసారి బెంగుళూరు వెళ్ళినప్పుడు ఒకేరాత్రి ఇద్దరు వేశ్యలను రమించడం జరిగింది. వారిలో ఒకరు పెళ్ళి అయిన ఆవిడ, మరొకరు 17 సం॥ పిల్ల. వీరిరువురిని రమించేటప్పుడు ఎటువంటి**


**అభిసారిక సైకో-సెక్స్ కౌన్సిలింగ్ క్లినిక్**

**హస్తప్రయోగం, శీఘ్రస్ఖలనం, రతియందు ఆసక్తి లేకపోవటం, స్తంభన వైఫల్యం, నిద్రాస్ఖలనాలు, అసహజకామ ప్రవర్తన, దాంపత్య సమస్యలు, సంతానం లేకపోవడం, స్త్రీల సెక్స్ సమస్యలు, సందేహాలు కలవారు తగు చికిత్స, సలహాలు, కౌన్సిలింగ్‌కై ఈ దిగువ అడ్రస్‌లో స్వయంగా సంప్రదించగలరు.**

**ప్రతిదినం మీకోసం...**

**డా॥ జి. రాజరత్నాకర్**

**అభిసారిక** సైకో-సెక్స్ కౌన్సిలింగ్ క్లినిక్
వ్యవసాయ స్టేట్ బ్యాంక్ (ADB) ప్రక్కన,
చైతన్య నగర్, మెట్‌పల్లి.
✆ : 08725-2225422
★ ఆదివారము సెలవు ★

*సంప్రదించు వేళలు*
ఉ. 9 గం॥ల నుండి రా. 8 గం॥ల వరకు

**ఆదివారం మీకోసం...**

**నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పాఠకుల సౌకర్యార్థం**
**డా॥ జి. రాజరత్నాకర్** గారిని ఆ దిగువ క్యాంపుల్లో సంప్రదించండి.
ప్రతి నెల మూడవ ఆదివారం
**తిరుమల లాడ్జిలో, నిర్మల్**
ప్రతినెల నాల్గవ ఆదివారం **కపిల హోటల్‌లో, నిజామాబాద్.** ఫోన్ : 08462-234561

*సంప్రదించు వేళలు*
ఉ. 10 గం॥ల నుండి సా. 5 గం॥ల వరకు

**మేరిటల్ కౌన్సిలింగ్, సెక్స్ ఎడ్యుకేషన్, బిహేవియర్ మాడిఫికేషన్, పర్సనాలిటి డెవలప్‌మెంట్, శీఘ్ర స్ఖలన నిగ్రహం, జ్ఞాపకశక్తి శిక్షణ, రిలాక్సేషన్, యోగశిక్షణ తరగతులు ప్రతిరోజు డా॥ జి. రాజరత్నాకర్‌గారు నిర్వహిస్తారు. వచ్చేముందు అపాయింట్‌మెంట్ తీసుకుని రావాలి. మీ పేరు, వివరాలు రహస్యంగా ఉంచబడతాయి.**




## యోగ చికిత్స

డా॥ పూషా

**ఇందులో**

అజీర్తి, మలబద్ధం, ఋతుశూల మొ॥ సమస్యలకి,
షుగర్ వ్యాధి (డయాబెటిస్)కి, ఆస్త్మా (దమ్ము)కి,
కీళ్ళనొప్పులు, మెడనొప్పి, వెన్నునొప్పులకు,
లావు, బరువు, బొజ్జ తగ్గటానికి,
బి.పి., హృద్రోగాలకు, దృష్టి దోషాలకూ
యోగచికిత్సా విధానాలు ఈ గ్రంథంలో ఉన్నాయి.

ఆచరించండి లాభపడండి!


**ప్రణయకళ లేకుండా మీదపడి అంగప్రవేశం చేయడం జరిగింది. చేసిన అరనిమిషంలోనే స్థలనం అయినది. ఒకే గంటలోనే ఇద్దరిని రెండు సార్లుచొప్పున ఆ విధంగా చేయడం జరిగినది. అప్పుడు నాకు ఎటువంటి కామ సంతృప్తి కలుగలేదు. నాకు ఇప్పుడు సరిగా కామం ఉద్రిక్తముగా లేదనిపిస్తున్నది. గుండెదడ, చికాకు, కోపం, చేతులు వణకడం వుంటాయి. ఒక అందమైన ఆడదానిని చూచిన వెంటనే కోరిక కలుగుచున్నది. కాని అంగం స్థంభించుట లేదు.**

**నేను ఈ మధ్య హస్తప్రయోగం చేసిన తరువాత అంగశీర్షం ఎరుపుగా అక్కడక్కడ వచ్చి మంటపెడుతుంది. తరువాత పూర్వ చర్మము కూడా ఎరుపుగా ఉండినొప్పిగా ఉంటుంది. ఈ విధంగా ఎందుకు అవుతున్నది? తెలియపరచగలరు. మీ గ్రంథములు చదివిన తర్వాత ఆ విధంగా చేయాలని ఎంతో ఉత్సాహంతో ఒక వేశ్యను రప్పించు కొన్నాను. నాకు మొదటి నుండి వేశ్య అంటే ఒక దురభిప్రాయము వున్నది. నాకు ఆమెను చూడగానే గలీజుగా కనిపించినది. తరువాత చీర విప్పలేదు, నీకు చీరతో ఏమిపని అన్నది? తర్వాత ఆమె నుండి దుర్వాసన వచ్చినది. వీటితో నేను ఆమె పైబడి ఇంకా అంగప్రవేశం చేసి ఊపుఊగగనే అయిపోయింది. నాకు నాపై అసహ్యం వేసినది.**

**నాకు మీరు చెప్పిన విధానాలలో ప్రణయకళ చేయాలి అని చాలా ఉత్సాహం ఉన్నది. రతిలో పాల్గొనాలి అని వున్నది. వీటికి అనుగుణంగా ఉండాలి అంటే ఒక భార్య మాత్రమే అనుకూలంగా ఉంటుంది. కావున నేను పెళ్ళి చేసుకోవాలి. కాని నాకు అంగంపై వస్తున్న ఎరుపు, మంట ఎందువల్ల వస్తున్నది? అది ఏమైనా వ్యాధా?**

జ. 'నా బంగా...రు పుట్టలో వేలు పెడితే కరవనా?' అంటుంది చీమ. అడుసులో కాలుపెట్టి బురద అంటుకుందని బాధ పడతారేమిటండీ? తెలిసి చేసే తప్పులకు పరిహారం లేదు. అందుకే మీకా మంట, ఎరుపు, దురద... అన్నీ అంటుకున్నాయి.

మీ మగతనం పరీక్షించుకోవటానికి మీరు ఎంచుకున్న మార్గమే మీకీ దుస్థితి కలిగించినది. వ్యభిచారితో సంపర్కం ఎంత హేయంగా ఉంటుందో మీ అనుభవం నుంచి మా యువపాఠకులు గ్రహిస్తారని ఆశిస్తున్నాము. వ్యభిచారం చేయవద్దని యువకులను కోరుతున్నాము. ఎయిడ్స్ వ్యాధి రాష్ట్రంలో తీవ్రంగా ఉంది.

*దర్శనాత్ చిత్త వైకల్యం!*
*స్పర్శనాత్తు ధనక్షయం*
*సంభోగాత్ కిల్బిషం పణ్య*
*స్త్రీణాం ప్రత్యక్ష రాక్షసాం॥*

అన్నారందుకే. చూడటంతోనే అసహ్యమూ, తాకటంతోనే ధనక్షయమూ సభోగంతోనే సర్వరోగాలూ కలిగించే వెలయాళ్ళు సాక్షాత్తూ రాక్షసులే సుమా!

డాక్టరుకి చూపించుకుని చికిత్స తీసుకోండి. పాఠకుల దాంపత్య జీవితాల్లో సుఖ, సంతోషాలు నింపాలన్న ఉదాత్త ఆశయంతో మేమా పుస్తకాలు వ్రాసాము. వాటినిలా దుర్వినియోగం చెయ్యమని కాదు.

## వీర్యంలో రక్తం

**ప్ర. నా వయసు 27 సం॥. పెళ్ళయి సంవత్సరం మీద 3 నెలలయింది. రెండు వారాలక్రితం నా భార్యతో రతి జరుపుతుండగా వీర్యం ఎర్రరంగులో వచ్చింది. రక్తమని అనుమానం. చాలా భయం వేసింది. అప్పటి నుంచీ రతి అంటేనే భయం పట్టుకుంది. నేను పెళ్ళికి ముందు ఒకటి రెండుసార్లు వేశ్యలవద్దకు వెళ్ళాను తప్ప పెళ్ళయిన ఏడాదిగా ఏ తప్పూ చేయలేదు. నాకు నపుంసకత్వం వస్తుందా? రక్తం ఎందుకు వచ్చింది.**

**-ఎల్.ఎస్.,**

జ. బహుశా మీ ప్రోస్టేటుగ్రంధికి కాని శుక్రకోశాలకి గాని వ్యాధిసోకి ఉంటుంది. ఈ వయసులో వీర్యంలో రక్తం కలిసి రావడానికి ప్రధాన కారణం అదే. పెళ్ళికి పూర్వం వేశ్యానుభవం ఉందన్నారు కదా! అప్పుడు సోకిన మూత్రనాళ వ్యాధి ఏదో ప్రోస్టేటుకి చేరి ఉంటుంది.

మీకు బి.పి. ఎక్కువగా ఉందా? ఉంటే అదొక కారణం కావచ్చు. ప్రోస్టేటు కేన్సరు వల్లకూడా రక్త స్థలనం (Haemospermia) జరుగుతుంది. ఒకసారి యూరాలజిస్టుని సంప్రదించి చికిత్స తీసుకోండి. దీనివల్ల మీకు నపుంస కత్వం రాదు. భయపడకండి.

## గర్భంలో సెక్సు మార్పిడి

**మా పట్టణంలో ఒక డాక్టరు ఆడపిల్లకాని, మగపిల్లవాడుగాని ఎవరు కావాలంటే వారు పుట్టేలా చేయగలమని కరపత్రాల ద్వారా ప్రకటన ఇస్తున్నాడు. అలాంటి అవకాశం ఉందా? గర్భం ధరించిన 3వనెల, రెండవనెల దాటాక మందుల ప్రభావం వల్ల ఆడను మగగాను, మగను ఆడగానూ మార్చవచ్చునా?**

**-0765**

జ. గర్భం ధరించాక సెక్సుమార్పిడి అసాధ్యం. ఆ బిడ్డ మగబిడ్డగా పుట్టాలో, ఆడ బిడ్డగా పుట్టాలో గర్భధారణ సమయంలోనే (అనగా వీర్యకణం అండాన్ని పొదిగినప్పుడే) నిశ్చయమైపోతుంది. ఎటొచ్చీ ఆ విషయం పిండానికి 6వ వారం వచ్చేదాకా బయటపడదు. గర్భం వచ్చేక సెక్సు మార్పిడి ప్రయత్నం చేస్తే ఆ బిడ్డ ఆడమగా కాకుండాపోయే ప్రమాదం ఉంది.

ఇక మీ ఊళ్ళోని డాక్టరుగారు ఎటువంటి మహాత్ముల్లో మాకు తెలియదు. మాకు తెలుసున్నదల్లా కావలసిన బిడ్డను కనడం కష్టసాధ్యమనీ, ప్రకృతి విరుద్ధమనిన్నీ మాత్రమే!

ప్రకృతిలో స్త్రీ పురుషుల నిష్పత్తి విషయంలో కూడా సహజ సిద్ధమైన తుల్యత (Balance) ఉంది. ఆ సమతూకాన్ని కృత్రిమంగా చెడగొడితే అది కాలక్రమంలో వినాశనానికి దారితీస్తుంది. కనుక మగపిల్లాడే కావాలనీ, ఆడపిల్లే కావాలనీ ప్రయత్నించడం మంచిది కాదు. ఏ బిడ్డయితేనేమిటి? మీ బ్డిడ కాదా?

## కొరివితో తలగోకినట్లు...

**ప్ర. నేను లైంగిక సమస్య నిమిత్తమై అనేక ఆయుర్వేద, యూనాని తదితర ఔషధములు వాడాను. అంగం గట్టిపడేది కాదు. ఈ పరిస్థితి 6, 7 నెలల నుంచి ఉంది. అప్పుడు హైదరాబాదులోని ఒక పెద్ద ఆసు పత్రిలో యూరాలజిస్టును కలిసాను. ఆయన ఒక ఇంజెక్షనును అంగానికి యిచ్చినారు. అరగంట లోనే స్తంభించినది. వారు నన్ను 24 గంటలలో మళ్ళీ వచ్చి చూపించుకోమన్నారు. నేను ఆ సాయంత్రం స్త్రీతో సంభోగించినాను. తరువాత కూడ అంగము మెత్తబడలేదు. రెండవ రోజు కూడా స్త్రీ సంభోగించినాను. అప్పుడు కూడా అంగము మెత్తబడలేదు. నేను తెల్లవారి ఆదివారం అవటంచేత డాక్టరు దగ్గరకు వెళ్ళలేదు. ఈ విధముగా లేట్ చేసి చివరకు నేను కొన్నాళ్ళ తర్వాత "దవాఖాన"కు వెళ్ళాను. వాళ్ళు వెంటనే ఆపరేషన్ చేసి రక్తము తీసినారు. అంతవరకూ నా అంగము స్తంభించి గట్టిగానే ఉంది. ఆపరేషన్ చేసి మెత్తబడిన తరువాత మళ్ళీ ఎప్పుడూ నా అంగము గట్టిపడలేదు. స్త్రీతో సంభోగించడానికి ఉపయోగపడటం లేదు. అనగా నా అంగము స్తంభించడమే లేదు. కాను నేను మరి వేరే 'Andrology Specialist' దగ్గరకు వెళ్ళినాను. అతను కొన్ని పరీక్షలు జరిపి ఆపరేషన్ చేయాలని చెప్పుచున్నారు. తరువాత వేరే Andrologist & Urologist డాక్టరు వద్దకు వెళ్ళినాను. అతను అంగానికి ఒక ఇంజెక్షను ఇచ్చినాడు. ఏమీ లాభం కలుగలేదు. ఇటుల మూడు వారాలు అట్టి ఇంజక్షను చేయించు కొన్నాను. ఏమీ లాభము లేకపోయింది. వాళ్ళు చేసిన రిపోర్టులన్నీ జతపరిచి మీకు పంపుచున్నాను. అవి అన్నీ కూడా పరిశీలించి ఏమీ చేయాలో తెలుపగలరు. ఈ డాక్టరుగారు కూడా ఆపరేషన్‌చేసి ఏదో Instrument అంగంలో అమర్చాలని చెప్పుచున్నాడు. దానికి కనీసము 25వేలు అవుతాయని చెప్పుచున్నాడు. ఇట్టి పరిస్థితుల్లో మీరు సరియైన సలహా ఇవ్వగలరనే నమ్మకముతో ఉత్తరము వ్రాస్తున్నాను.**

**-ఆర్.ఎస్.1250**

జ. మీ పరిస్థితికి జాలిపడటం తప్ప మేము చేయగలిగిందేమీ లేదు. మీరు చేజేతులా కొనితెచ్చుకున్న పరిస్థితి యిది. మీడాక్టరుగారు చెప్పినట్లు కృత్రిమ పురుషాంగం అమర్చు కోవడమే మంచిది.

మానసిక కారణాలు, తక్షణ పరిస్థితులతో పోలిస్తే నపుంసకత్వానికి శారీరక హేతువులు చాలా తక్కువ. ముందుగా మానసిక కారణాలు లేవని ఋజువయితే తప్ప శారీరక కారణా లున్నాయని ఏ డాక్టరూ భావించ కూడదు. మీ యూరాలజిస్టు డాక్టరుగారు మీకు శారీరక నపుంసకత్వం ఉందేమో నిర్ధారించుకోవా లనుకుని Vasoactivator (రక్త ప్రసరణని చురుకెత్తించే) మందుని మీ పురుషాంగానికి యింజెక్షనిచ్చారు. అది అరగంటలో స్తంభించింది. అనగా శారీరక నపుంసకత్వం లేదన్నమాట. ఉన్నది మానసికమే! అంతవరకూ బాగానే ఉంది. కాని అలా మిమ్మల్ని పంపి వేయటం ఆయనచేసిన తప్పు. కనీసం 24 గంటలలోగా రాకపోతే పర్యవసానాలెలా ఉంటాయో మిమ్మల్ని తీవ్రంగా హెచ్చరించకపోవటం తప్పు. పోనీలే, ఇన్నాళ్ళు కోల్పోయిన ఆనందాన్ని ఒక రోజయినా అనుభవించనిద్దామనుకుని ఉపకారం చెయ్యబోయి అపకారం చేసారాయన.

తప్పంతా ఆయనదేనా? ముమ్మాటికీ కాదు. 24 గంటలలోపు రమ్మంటే పెడచెవిన పెట్టి మీరు భవిష్యత్తునే పణం పెట్టారు. రక్తం అంగంలోపలికీ బయటకూ స్వేచ్ఛగా ప్రసరించకపోవటంతో అంగంలోనే చిక్కబడటమూ అందులో ఫైబ్రిన్ పదార్థం చేరి అంగపు టిస్యూలు గట్టిబారటమూ (Fibrosis) జరిగి ఉంటాయి. మామూలుగా అయితే సిరెంజి ద్వారా లాగేస్తె వెనక్కి వచ్చేయాల్సిన రక్తం మీ అంగానికి సఫినోకేవర్నోసల్ సర్జరీ అనే శాస్త్రం


## ఆరోగ్య రక్షణ ప్యాకేజ్ ప్రోగ్రామ్

### సైంటిఫిక్‌గా, ఆరోగ్యంగా సన్నబడ్డం కోసం

కొన్ని సమస్యలను మందులు వాడనవసరం లేకుండా పొగొట్టుకొనవచ్చును. మరికొన్ని మీ-మీ డాక్టర్ల వద్ద మందులు వాడుతూ, బయో-మాగ్నెటిక్ థెరపీ, అక్యుప్రెజర్, రిఫ్లక్సాలజీ, అక్యుపంక్చర్, పిరమిడ్, కలర్‌థెరపీల వంటి విధానాల ద్వారా ఎంతో త్వరగా ఆరోగ్యాన్ని పొందవచ్చు.

అస్తమా (ఉబ్బసము), ఎసిడిటి, గ్యాస్ట్రిక్ అల్సర్, పక్షవాతం, వెన్నునొప్పి, స్పాండిలైటిస్, అర్థరైటిస్, ఫిట్స్, స్థూలకాయత్వం (ఓబెసిటి), సెక్స్ ప్రాబ్లమ్స్, గైనిక్ ప్రాబ్లమ్స్, మోకాళ్ళ-కీళ్ళ నొప్పులు, సైనసైటిస్ ఆందోళన, భయం, గుండెదడ, నరాల బలహీనత, మానసిక నపుంసకత్వం మరియు మానసిక వత్తిడులకు లోనవ్వడం, ఎలర్జీలు, బి.పి. మరియు షుగర్ వ్యాధులు, నిద్రలేమి మరియు మానసిక వ్యాధులతో బాధపడేవారు వెంటనే Meridiens Advanced Clinic కు వచ్చి సంప్రదించవచ్చును.

**సన్నబడటం దేనికోసం? :** సన్నబడటం అందంకోసమే కాదు, అవసరం మించి లావు ఉంటే హై-బి.పి., డయాబెటిస్, గుండెజబ్బులు, కీళ్ళనొప్పులు, పిల్లలు పుట్టని స్థితి, పురుడు కష్టమవ్వడం, బహిష్టు సమస్యలు, పెరాలసిస్ (పక్షవాతం) వంటి సమస్యలు వస్తాయి. కనుక సైంటిఫిక్‌గా, ఆరోగ్యంగా సన్నబడాలంటే Meridiens Advanced Clinic కు వచ్చి సంప్రదించండి.

సైంటిఫిక్‌గా, ఆరోగ్యంగా లావును (ఒబీసిటి) తగ్గించే శాస్త్రీయ విధానాలు రూపొందించాము. మరియు ప్రత్యేక ట్రీట్‌మెంట్ చేయుటకు కావలసిన స్త్రీ, పురుషులకు వసతులు కలిగియున్నాయి.

**మేము నిర్వహించే స్లిమ్మింగ్ విధానాలు :** కంప్యూటరైజ్డ్ స్లిమ్మింగ్ యూనిట్, వేక్యూమ్ థెరపీ యూనిట్, హీట్ థెరపీ యూనిట్, సెల్యులైట్ థెరపీ మరియు డైట్ థెరపీ విధానాలు.

**MERIDIENS ADVANCED CLINIC**
**Centre for Obesity & Pain Relief Management**

వచ్చేముందు అపాయింట్‌మెంట్ తీసుకుని రావాలి.

**డా॥ టి. కళావతి**
**అభిసారిక కౌన్సిలింగ్ సెంటర్,**
**ఇం. నెం. 1-11-141, శ్యామ్‌లాల్ బిల్డింగ్స్,**
**బేగంపేట, హైదరాబాద్ - 16.**
**ఫోన్ : 040 - 7767820**

చేస్తేకాని బయటకు రాలేదు. ఈలోగానే రక్తం కొంత గడ్డకట్టి ఆ తొరక మీ అంగంలో రక్త ప్రసారానికి అడ్డం పడటం జరిగింది. మీ డాక్టరు మీ అంగమూలాన్ని పరీక్షించి ఆ సంగతి గ్రహించారు. అపోలో ఆసుపత్రిలో చేసిన స్కానింగ్ పరీక్షలో కూడా అది ఋజువయింది. హెపారిన్ వంటి రక్తాన్ని కరిగించే ఇంజెక్షనేమయినా వెంటనే యిచ్చి ఉంటే ప్రయోజనం ఉండును. కాని ఆపరేషన్ చేసిన కొన్నాళ్లదాకా ఆ ఇంజెక్షన్ యివ్వ కూడదు. అన్ని రకాలా ఈ విధంగా మీరు నష్టపోయారు. గోటితో పోయేది గొడ్డలి వరకూ వచ్చింది. అయినా ఫలితం దక్కలేదు.

ఈ పరిస్థితిలో మీకు రెండే మార్గాలున్నాయి. ఆ తొరకను తొలగించడానికి సమర్థుడైన మైక్రోసర్జనుచేత రక్తనాళాలకు ఆపరేషను చేయించాలి. అందుకుగాను ముందుగా రక్తనాళాలలోకి వేరేపదార్థం ఇంజెక్టు చేసి ఎక్కడ తొరక అడ్డుపడినదీ X-Ray ద్వారా గ్రహించాలి. తీరామోసి ఈ ఆపరేషను చేసేటప్పుడు కొన్ని నరాలు (నాడులు) తెగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఆపరేషన్ తరువాత స్తంభనం కలగాల్సింది పోయి అసలుకే నష్టం కలుగవచ్చు.

కనుక కృత్రిమ పురుషాంగాన్ని ప్రతిష్ఠించుకోవటమే అన్ని విధాలా శ్రేష్టం. వారు చెప్పినట్టు ఆ పరికరం, ఆపరేషను తదితర ఖర్చులూ



పాతికముప్ఫై వేలు అవుతాయి. హైదరాబాదు, బొంబాయి వంటి నగరాల్లో అందుకు సమర్థులైన డాక్టర్లున్నారు.

ఈ కృత్రిమ అంగాలు కూడా రెండు రకాలు. ఒక రకంవి గట్టిగానూ, మెత్తగానూ కాక మధ్యరకంగా ఉండేవి; రెండోరకం వాటికి పటంలో చూపినట్టు బల్బు ఉంటుంది. దాన్ని వత్తడం ద్వారా అంగం స్తంభిస్తుంది. పనయిపోగానే వాల్వు విప్పేస్తే స్తంభనం తగ్గిపోతుంది.

ఏది ఏమైనా ఒక్క విషయం మీరు గుర్తుంచుకోండి. యిన్ని కష్టనష్టాల కోర్చి కృత్రిమ జననాంగాన్ని అమర్చుకున్నా దాంతో తరుచు కాంప్లికేషన్లు వస్తూనే ఉన్నాయి. కనుక మీ వయస్సును బట్టి, వారు కాపురం చేసుకున్న కాలాన్ని, మీ భార్య అవసరాన్ని బట్టి ఈ ఆపరేషను చేయించుకోవటం అవసరమో కాదో ఉభయులూ చర్చించుకుని తేల్చుకోండి. ప్రస్తుతం వేక్యూం పరికరం కొనుక్కుని కొన్నాళ్ళు దాంతో అంగస్తంభనం సాధించండి. దాంతో సమస్య తీరిపోతే ఆపరేషన్ అవసర పడకపోవచ్చు.

పెళ్ళయి కొన్నేళ్ళు గడిచి, భార్యాభర్తల మధ్య అనుబంధం ఒక స్థాయికి చేరుకున్నాక వారి మధ్య సెక్సుకి ప్రాధాన్యత తగ్గి సాహచర్యానికి ప్రాముఖ్యం పెరుగుతుంది. ఆ స్థాయికి మీరు చేరుకుంటే నపుంసకత్వం పెద్ద సమస్యే కాదు. అంతగా అవసరమైతే భార్యని తృప్తిపరచేందుకు అంగుళీరతం **(చూ. దాంపత్య రహస్యం)** వంటి విధానాలు ఉండనే ఉన్నాయి.

## బ్రహ్మచారి శతమర్కటః

**ప్ర. నాకు చిన్నప్పటి నుంచి హ.ప్ర. అలవాటు ఉంది. అది చేయనిదే నిద్రరాదు. బూతు పుస్తకములు, బూతు సినిమాలూ ఎక్కువగా చూస్తూ ఉంటాను. రోజుకి 2, 3 సార్లు హస్తప్రయోగం చేస్తాను. ఇప్పుడు నాకు 20 సం॥లు. పది, పదకొండు సార్లు స్త్రీలతో రతి జరిపాను. నా అంగం బాగానే ఉండేది. ఏ భయం కూడా నాకు ఉండదు. కాని తొందరగా 2 ని॥లలోనే అవుటైపోతుంది. అలా ఎందుకు అవుతోంది. పెళ్ళికి పనికిరాననే భయం వేస్తోంది. నన్ను ఈ గండంనుంచి కాపాడండి. మీకు ఋణపడి ఉంటాను. -ఎస్.కె.**


# పెళ్ళి కానుక



మీ స్నేహితుల, బంధువుల పెళ్ళికి - వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాల నిలయం కావాలని ఆకాంక్షించే మంచి మిత్రునిగా మీరివ్వగల అపూర్వ పెళ్లికానుక! ఈ దిగువ ఆరు పుస్తకాలూ!

కొత్త దంపతులకి అతి ముఖ్యమైన ఈ ప్రచురణల సెట్‌ని గిఫ్ట్‌ప్యాక్‌తో బహూకరించండి!

1. జననాంగ విజ్ఞానం
2. సృష్టిరహస్యం
3. ప్రణయకళ
4. కామశిల్పం
5. శీఘ్రస్ఖలనం
6. రతి రహస్యం

**రూ. 190/- + 35/- పోస్టేజీ విలువచేసే ఈ సెట్ రు. 175/-లకే రిజిష్టరు పోస్టేజితో సహా పొందండి.**

**<u>మినీసెట్ :</u> పై ఆరింటిలో మొదటి మూడు ప్రచురణల వెల రూ. 100/- (రిజిస్టరు పోస్టుతో సహా)**

10 రోజుల ముందుగానే ఆర్డరివ్వడం ఉత్తమం

Ramsha-Sirisha Publications, 40, Industrial Estate, SAMALKOT - 533 440

జ. బాబూ, బ్రహ్మచారి చేతిలో బూతు సాహిత్య మంటే కోతికి కల్లుముంత యిచ్చినట్టే. ఇంక నీ కామం ఎలా చిందులేస్తుందో చెప్పుకోవాలా? యిటు పుస్తకాలు చదివీ, మలయాళ సినిమాలు చూసీ రెచ్చిపోవటమెందుకు, ఆనక రెండేసి మూడేసి సార్లు దానిమీద చెయ్యి వేసుకోవడమెందుకు? ఆపైన పెళ్ళికి పనికిరాను అని బెంగ ఎందుకు? ఆ ఆలోచనేదో ముందే ఉండాలి. అయినా నీ చేతికి అంతకంటే మంచి పని లేదా, ఏం? ఏదైనా వృత్తివిద్య నేర్చుకుంటే కూటికీ, గుడ్డకీ అయినా కలిసొస్తుంది కదా!

అదృష్టవంతుడివి కనుక ఆ పదిమంది ఆడవాళ్ళ నుంచీ నీకు ఏ జబ్బూ అంటుకోలేదు. అంటుకుంటే కల్లుతాగిన కోతిలా కాదు, నిప్పు తొక్కిన కోతిలా అయ్యుండేది నీ పరిస్థితి. అది జరగలేదు కనుక, నిన్ను నువ్వు అభినందించుకోవలసిందే.

త్వరగా 2 ని॥లలోనే - అవుటయిపోవటం అంటావా, అది కంట్రోలవ్వాలంటే ముందు నువ్వు పెళ్ళాడి కొన్నాళ్ళు స్థిరంగా కాపురం చెయ్యాలి. శీఘ్రస్ఖలనం పోయి రతిమీద అదుపు రావాలంటే అందుకు తగ్గ పద్ధతులు తెలుసుకుని అభ్యసించాలి.

అవన్నీ తరువాత మాట! ప్రస్తుతం నువ్వు హ.ప్ర. మాని, రోజూ రెండుపూటలా ప్రాణాయామం, యోగాభ్యాసం చెయ్యాలి. 'బూతు' సినిమాలు, సాహిత్యం - రెంటినీ విసర్జించాలి. పెళ్ళి సంబంధాలు వెతుక్కుని సాధ్యమైనంత త్వరగా పెళ్ళి చేసుకోవాలి. నీకూ, నీలాంటి కుర్రవాళ్ళందరకూ అదే సరైన పరిష్కారం! ★



## గ్రంథ సమీక్ష పుస్తక స్వీకారం

ఈ శీర్షికకు రచయితలు తమ గ్రంథాలు, రచనలను సమీక్ష నిమిత్తం పంపవచ్చు. సామాజిక అంశాలపై వెలువడిన రచనలకు ప్రాధాన్యం ఉంటుంది. రెండేసి కాపీలను

**'ఎడిటర్, అభిసారిక'**
**సామర్లకోట-533440, ఫోన్:2327454'కు**
కొరియర్ లేదా పోస్టులో పంపాలి.

### లైంగిక వేధింపులు - హింస




**రచన** : మంగారి రాజేందర్
**పేజీలు** : 158, వెల: రూ 80,
**ప్రతులకు** : ఏసియా లా హౌస్,
హైకోర్టు ఎదురుగా, హైదరాబాద్.

**విషయం** : స్త్రీలపై అత్యాచారాలు (రేప్), లైంగిక వేధింపులు, కిడ్నాప్, వాటి విషయంలో చట్టం కల్పించే రక్షణ, సాక్ష్యాల గురించి సమా చారం, ఆధీనంలో ఉన్న స్త్రీలతో సంభోగం, వైద్య పరీక్షలు, వాదప్రతివాదాలు, అధి కారుల నిర్లక్ష్యం పై దర్యాప్తు, ఈవ్ టీజింగ్ మొ॥ అనేక అంశాలపై చట్టపరమైన వివరణలు, కోర్టుతీర్పులు ఉదాహరణలు.

## SK - JANUARY- 2003

**డిశంబరు 2002 అభిసారిక సంచికపై ఆధారపడి సేకరించిన ఈ క్రింది ప్రశ్నలకు సరైన జవాబులు రాసి మీ సెక్సు పరిజ్ఞానాన్ని పరీక్షించుకోండి.**

1) HIV సోకిన వ్యక్తితో రతిలో పాల్గొని, స్ఖలించకుండా అంగాన్ని బయటకు తీసేస్తే HIV సోకదు — అవును/కాదు
2) HIV సోకిన వారిపై ముద్రవేసి వేరు చేయకూడదు — అవును/కాదు
3) స్వాట్ ఎనాలసిస్ వల్ల మీ బలాలు బలహీనతలు తెలుస్తాయి — అవును/కాదు
4) బుద్ధిని ఉపయోగించి పొందే జ్ఞానం పేరు — ( 5 )
5) భార్యాభర్తలిద్దరి బ్లడ్ గ్రూపు 'ం' అయితే పిల్లలు 'ం' (ఓ) గ్రూపుకే చెందుతారు — అవును/కాదు
6) రంధ్రానికి ఒక శాస్త్రీయ నామం — ( 4 )
7) స్వలింగాకర్షణని మందులతో మాన్పించవచ్చు — అవును/కాదు
8) ప్రస్తుత నిర్వచనం ప్రకారం ...... సం॥లలోపు ప్రారంభమయ్యే యవ్వనాన్ని అకాలయవ్వనం అంటారు — ( 1 )
9) ఎసైక్లోవీర్ ......వ్యాధికి మందు — ( 3 )
10) హస్త ప్రయోగానికి చికిత్స ఉంది — అవును/కాదు

## SK - DECEMBER '2002 సరైనజవాబులు

1. ఆల్కహాలు.
2. కాదు. స్తంభన వైఫల్యం వస్తుంది.
3. అవును. జననావయవాల టి.బి. వల్ల.
4. అవును.
5. కాదు. బహిష్టు సమయాల్లో కూడా యిష్టాయిష్టాలను బట్టి రతిలో పాల్గొనవచ్చును.
6. కాదు. స్త్రీలకి ఉన్నట్టు స్పష్టమైన పురుషమెనోపాజ్ లేదు.
7. బైలనైటిస్
8. కాదు. చిక్కటి వీర్యంలో కణాల కదలిక తక్కువగా ఉంటుంది.
9. కాదు. ట్యూబ్సు బ్లాకయితే మందులవల్ల పోదు.

## సంక్రాంతి శుభాకాంక్షలతో...

## మీ ముంగిట్లోకి వస్తోంది!

# ఆరుద్ర

రిలేషన్‌షిప్స్, ఫ్యాషన్, వంటలు, కెరీర్, ఇంటీరియర్ డెకరేషన్,
గార్డెనింగ్, బ్యూటీ, హెల్త్, టెక్నాలజీ, సక్సెస్ స్టోరీస్ ఇంకా,
మరెన్నో ఫీచర్స్ మరియు స్టోరీస్, సీరియల్స్ ఇంకా అనేకం...

**నేడే మీ కాపీ రిజర్వ్ చేసుకోండి.**

**విడిప్రతి వెల రూ.10.00**

**సంవత్సర చందా రూ.100.00**

పాఠకులు, రచయితలు, ఏజంట్లు సంప్రదించవలసిన చిరునామా:

**ఆరుద్ర**

401, [illegible]

హైదరాబాద్–[illegible] ఫోన్: [illegible]

Edited, Printed and Published by **Dr. DVR Poosha, at Ramsha-Sirisha Publications,**
40, Industrial Estate, Samalkot, on behalf of Dharmachakra Press.